## గణతంత్ర దినోత్సవం సందర్భంగా

# నేతాజీ సుభాష్ చంద్ర బోస్ వేషధారణలో ఆరెళ్ళ అక్షయశ్రీ



మునుగోడు, మేజర్‌న్యూస్ : 76 వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఆదివారం మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు ఆరేళ్ల సైదులు కూతురు ఆరెళ్ళ అక్షయశ్రీ నేతాజీ సుభాష్ చంద్ర బోస్ వేషధారణలో పలువురిని ఆకట్టుకుంది.స్థానిక పోలీసు స్టేషన్‌లో జెండా ఆవిష్కరణ సందర్భంగా స్టేషన్ కు వచ్చిన ఆరెళ్ళ అక్షయశ్రీ నీ చూసి ఎస్సై ఇరుగు రవి, పోలీస్ సిబ్బంది అభినందించి పుస్తకం, పెన్‌లను అందజేశారు. చిన్ననాటి నుంచి నేతాజీ సుభాష్ చంద్రబోస్ ను ఆదర్శంగా తీసుకొని ఆయన బాటలో నడవటం అందరినీ ఆశ్చర్యానికి గురి చేసిందని వారు పేర్కొన్నారు.


సూర్య
www.suryaa.com
18వ వసంతంలోకి
నల్గొండ-యాదాద్రి-సూర్యాపేట
సోమవారం 27, జనవరి 2025 పేజీలు - 8


# ఉమ్మడి జిల్లాలో 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

భువనగిరి కలెక్టరేట్, మేజర్‌న్యూస్ : ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో ఘనంగా నిర్వహించారు. జిల్లా కలెక్టర్ హనుమంతరావు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. డీసీపీ రాజేష్ చంద్రతో కలిసి పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దేశమంతా ఆనందోత్సాహాలతో గణతంత్ర దినోత్సవాన్ని పండుగలా జరుపుకునే పర్వదినమిది అన్నారు. ప్రపంచంలోనే గొప్ప ప్రజాస్వామ్య దేశంగా భారత్‌ను నిలుపుకునేందుకు, భారత రత్న డా. బీ.ఆర్. అంబేద్కర్ సారధ్యంలో రాయబడిన భారత రాజ్యాంగము జనవరి 26, 1950 రోజున అమలులోకి రావడంతో రిపబ్లిక్ డే వేడుకలు జరుపుకోవడం సంతోషమన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లాలో సాధించిన ప్రగతిని వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య, భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి, రాష్ట్ర మహిళా అభివృద్ధి సంస్థ చైర్మన్ బండ్రు శోభారాణి, డీసీపీ రాజేష్ చంద్ర, అడిషనల్ కలెక్టర్లు వీరారెడ్డి, గంగాధర్, ఏసీపీ రాహుల్ రెడ్డి, ఆర్డీవో కృష్ణా రెడ్డి, మున్సిపల్ చైర్మన్ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

***జిల్లా నివేదిక***

76వ భారత గణతంత్ర దినోత్సవ వేడుకలకు విచ్చేసిన యాదాద్రి భువనగిరి జిల్లా ప్రజలకు, ప్రజాప్రతినిధులకు, స్వాతంత్ర్య సమరయోధులకు, అధికారులకు, పాత్రికేయులకు, విద్యార్థినీ, విద్యార్థులకు నా హృదయపూర్వక శుభాకాంక్షలు అభివందనములు. దేశమంతటా ఆనందోత్సాహాలతో గణతంత్ర దినోత్సవాన్ని పండుగలా జరుపుకునే పర్వదినమిది. మన జాతీయ పతాకం రెపరెపలాడుతుంటే మనందరి హృదయాలు ఆనందంతో పరవశిస్తాయి. ప్రపంచంలోనే గొప్ప ప్రజాస్వామ్య దేశంగా భారత్ ను నిలుపుకునేందుకు, భారతరత్న డా. బి.ఆర్. అంబేద్కర్ సారధ్యంలో వ్రాయబడిన భారత రాజ్యాంగము జనవరి 26, 1950 రోజున అమలులోకి వచ్చింది. ఇలాంటి పర్వదినాన దేశ స్వాతంత్ర్యము కోసము పోరాటము సాగించిన అమర వీరులకు,




రాజ్యాంగ రూపకర్తలకు ఈ సందర్భముగా జోహారులు అర్పించుచున్నాను. జిల్లాలో అమలు చేస్తున్న వివిధ అభివృద్ధి పథకాలు, సంక్షేమ కార్యక్రమాల ప్రగతిని మీకు వివరించడానికి సంతోషిస్తున్నాను.

***ప్రజా పాలన :*** మన జిల్లాలో ప్రజా పాలన సేవా కేంద్రాలు 17 మండల పరిషత్ కార్యాలయలలో ఒకొక్కటి చొప్పున 17, 6 మున్సిపాలిటీ కార్యాలయలలో 8 కేంద్రాలు, సమీకృత జిల్లా కార్యాలయల సముదాయములో ఒకటి, మొత్తం 26 ప్రజా పాలన సేవా కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగింది. ప్రజా పాలన సేవా కేంద్రాలకు వచ్చిన 45 వేల 68 దరఖాస్తుల వివరాలను పరిశీలించడం జరిగింది.

మిగతా 2లో

***నల్గొండ జిల్లా బ్యూరో***



76వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఆదివారం స్థానిక పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో ఏర్పాటుచేసిన జాతీయ జెండాను కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పోలీసుల గౌరవ వందనాన్ని స్వీకరించారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం అవతరించి 10:30 సంవత్సరాలు పూర్తి చేసుకున్నామని ప్రజల బంగారు భవిష్యత్తు కోసం అనేక సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి తెలంగాణ రాష్ట్రాన్ని దేశంలో ప్రథమ స్థానంలో నిలిపేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చే ప్రక్రియలో భాగంగా ఇందిరమ్మ జాతీయ భరోసా, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు ఈ నాలుగు పథకాలను ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా గణతంత్ర దినోత్సవం సందర్భంగా ప్రారంభించిందని ఆమె తెలిపారు. ప్రజా పాలన గ్రామ, వార్డు సభలలో ప్రజలకు వివరించి ఇంకా మిగిలిన దరఖాస్తులను కూడా తీసుకోవడం జరుగుతుందన్నారు. జిల్లాలో ప్రతి గ్రామంలో అర్హులైన ప్రతి నిరుపేద కుటుంబాలకు లబ్ధి చేకూర్చాలని ప్రభుత్వ ఉద్దేశం అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రైతు సంక్షేమమే మొదటి ప్రాధాన్యతగా గుర్తిస్తూ వ్యవసాయ అభివృద్ధిలో భాగంగా రైతు భరోసా సహాయాన్ని సంవత్సరానికి ఎకరాకు 10,000ల నుండి 12 000 రూపాయలకు పెంచుతూ జిల్లాలో 11 లక్షల 90 వేల ఎనిమిది వందల తొంబై ఆరు ఎకరాలకు భూమిని వ్యవసాయ యోగ్యమైన భూమిగా గుర్తించడం జరిగిందన్నారు. రేషన్ కార్డులు లేని నిరుపేదలను గుర్తించి కొత్త రేషన్ కార్డులు దరఖాస్తు, అదనపు కుటుంబ సభ్యుల చేర్చడంతో కొత్త రేషన్ కార్డులను జారీ చేయడం జరుగుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నియోజకవర్గానికి 3 వేల 500 ఎండ్ల చొప్పున ఇండ్లు లేని నిరుపేదలకు వారి సొంత స్థలంలో ఇల్లు నిర్మించుకొనుటకు ఐదు లక్షల ఆర్థిక సహాయం చేయుటకు ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని ప్రవేశపెట్టిందన్నారు. జిల్లాలో ప్రజా పాలన కార్యక్రమం ద్వారా నాలుగు లక్షల 31 వేల 831 మంది దరఖాస్తులు చేసుకున్నారని వీటిని ఇంద్రమైండ్ల ప్రత్యేక మొబైల్ యాప్ ద్వారా పరిశీలించి ఒక లక్ష 97 వేల ఎనిమిది వందల తొంబై ప్రాథమిక దరఖాస్తుల జాబితా రూపొందించి గ్రామ సభ వార్డులలో చదివి వినిపించి లబ్ధిదారులకు ఐదు లక్షల ఆర్థిక సహాయాన్ని నాలుగు దశల్లో అందజేయనున్నట్లు పేర్కొన్నారు. ప్రభుత్వ ఏర్పడిన 48 గంటల్లోనే మహాలక్ష్మి పథకం ప్రవేశపెట్టి జిల్లాలో మూడు కోట్ల 75 లక్షల ఉచిత ప్రయాణాలకు మహిళలకు 165 కోట్ల 9 లక్షల రూపాయల లబ్ధించే కురిందన్నారు. మహాలక్ష్మి పథకం కింద 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ అందిస్తున్నామని జిల్లాలో ఇప్పటివరకు రెండు లక్షల 35 వేల

మిగతా 2లో

# ప్రతి పేదవాడి కళ్ళలో ఆనందం నింపడమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం

## తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్



నూతనకల్, మేజర్‌న్యూస్ : తెలంగాణ రాష్ట్రంలోని ప్రతి పేదవాడి కళ్ళలో ఆనందం నింపడమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని తుంగతుర్తి శాసన సభ్యులు మందుల సామే ల్ అన్నారు. ఆదివారం మండల పరిధిలోని బక్కహేమ్లు తండా గ్రామంలో ఏర్పాటు చేసిన ప్రజా పాలన పథకాల ప్రారంభోత్సవ కార్యక్రమానికి హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు. ఇందిరమ్మ రాజ్యంలో కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రతి పేదవాడికి న్యాయం జరుగుతుందని దానికి నిదర్శనమే ఈరోజు ప్రతి పేదవాడికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందజేయడమని అన్నారు.సంక్షేమ పథకాలైన రైతు భరోసా పథకం కింద 439 మంది లబ్ధిదారులకు 17,44,000 వేల రూపాయలు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కింద 56 మంది లబ్ధిదారులకు 6,72000 వేల రూపాయలు, రేషన్ కార్డులు 65 మంది లబ్ధిదారులకు, ఇందిరమ్మ ఇండ్లు 111 మంది లబ్ధిదారులకు మొత్తంగా 775 మంది లబ్ధిదారులకు 6,90,22000 రూపాయలకు చెందిన మంజూరి

మిగతా 2లో

# అర్హులైన వారందరికి సంక్షేమ పథకాలు

## - ఆర్డీవో శ్రీనివాసులు



వివరాలు 2లో

# బెస్ట్ మెడికల్ ఆఫీసర్‌గా డాక్టర్ శ్రీదేవి



చింతపల్లి, మేజర్‌న్యూస్ : చింతపల్లి మండల కేంద్రంలోని ప్రభుత్వ దావకానాల్లో విధులు నిర్వహిస్తున్న డాక్టర్. శ్రీదేవి గణతంత్ర దినోత్సవం సందర్భంగా నల్లగొండ జిల్లా కేంద్రంలో కలెక్టర్ చేతుల మీదుగా బెస్ట్ మెడికల్ ఆఫీసర్‌గా అవార్డు స్వీకరించారు. కలెక్టర్‌తో పాటు, డీఎంహెచ్ఓ పుట్ల శ్రీనివాస్, డాక్టర్ ఇక్బాల్, డాక్టర్. వంశీ, చింతపల్లి ప్రభుత్వ దావకానికి చెందిన సిబ్బంది, ఆశ వర్కర్, పలువురు శుభాకాంక్షలు తెలిపారు.

# ప్రభుత్వ పథకాలను ప్రారంభించిన అధికారులు

## పైలట్ ప్రాజెక్టుగా కొట్టాల గ్రామం ఎంపిక



మర్రిగూడ, మేజర్‌న్యూస్ : తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డు, ఇందిరమ్మ ఇళ్లు నాలుగు పథకాలను అధికారులు ఆదివారం కొట్టాల గ్రామంలో పైలట్ ప్రాజెక్టుగా మండల స్పెషల్ అధికారి వేణుగోపాల్ ఆధ్వర్యంలో ప్రారంభించారు. ఎంపిడిఓ మునయ్య ఆధ్వర్యంలో గ్రామంలో 91 మంది ఇందిరమ్మ ఇళ్ల లబ్దిదారులకు జిల్లా కలెక్టర్ మంజూరు చేసిన ఉత్తర్వులను వారు పంపిణీ చేశారు. 30 నూతన రేషన్ కార్డులు లబ్దిదారులకు డిప్యూటీ తహశీల్దార్ తారకరామన్ ఉత్తర్వులు అందజేశారు. రేషన్ కార్డులు యాడింగ్ చేసినవి 51గా వున్నట్లు ఆమె తెలిపారు. రైతు భరోసా లబ్దిదారులకు మండల వ్యవసాయ అధికారి హేమలత లబ్దిదారులకు ఉత్తర్వులు అందజేశారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం కింద లబ్దిదారులకు ఇన్చార్జి ఏపివో ఉత్తర్వులు అందజేశారు. అనంతరం స్పెషల్ అధికారి మాట్లాడుతూ అర్హత కలిగిన ప్రతిఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతాయని ఆందోళన చెందొద్దని వారు అన్నారు. ఈ కార్రయ్యమంలో మాల్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నక్క శ్రీనివాస్, శివన్నగూడ సొసైటీ బ్యాంక్ చైర్మన్ బాలం నరసింహ, నాంపల్లి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు వెన్నమనేని రవీందర్ రావు, ఎంపీవో రవి కుమార్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు రాందాస్ శ్రీనివాస్, ఇన్చార్జి పంచాయతీ కార్యదర్శి రాకేష్, మండల మహిళా యువ నాయకురాలు మెండు దీపికా ప్రవీణ్ రెడ్డి, మాజీ జడ్పీటీసీ మేతర్ యాదయ్య, తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన వారందరికి సంక్షేమ పథకాలు

హుజూర్‌నగర్‌రూరల్, మేజర్‌న్యూస్ ః అర్హులైన వారందరికి రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన నాలుగు సంక్షేమ పథకాలను అందచేస్తామని, ఈ నెల 21 నుండి 24వ వరకు జరిగిన గ్రామసభల్లో పథకాలకు సంబంధించి అర్హులైన ఉండి ముసాయిదా జాబితాలో పేర్లు లేనట్లయితే మరలా దరఖాస్తు చేసుకోవాలని ఆర్డీవో శ్రీనివాసులు కోరారు. ఆదివారం మండల పరిధిలోని వేపలసింగారం గ్రామంలో జరిగిన ప్రజా పాలన సంక్షేమ పథకాలు రైతుభరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా,నూతన రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు ప్రారంభోత్సవంలో ఆయన పాల్గొని మాట్లాడారు. అర్హులైనవారందరికి సంక్షేమ పథకాలు అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. అనంతరం తహసీల్దార్ నాగార్జునరెడ్డి నాలుగు పథకాలకు సంబంధించి అర్హతల గురించి ప్రజలకు వివరించారు.రైతు భరోసా పథకం కింద 850 మంది, ఇందిరమ్మ ఆత్మీయభరోసాకు 203 మంది, రేషన్‌కార్డులు 540 మందిని ,ఇందిరమ్మ ఇండ్ల పథకానికి 762 మంది అర్హులుగా గుర్తించినట్లు తెలిపారు. ఆయా పథకాలకు సంబంధించి అర్హులైన లబ్ధిదారులకు ఆర్డీవో ధృవీకరణ పత్రాలను అందచేశారు.ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథ కం కింద 2023 -2024 ఉపాధి హామీ కూలీ పనులు 20 రోజుల పాటు చేసిన చేసినవారిని ఎంపిక చేసినట్లు ఆర్డీవో తెలిపారు.ప్రభుత్వ మార్గదర్శాలకు అనుగుణంగా నాలుగు పథకాలకు అర్హులైన వారికి ఎంపిక చేసినట్లు అధికారులు తెలిపారు. కార్యక్ర మంలో ఎంపిడివో లావణ్య, డిటి నాగేందర్, ఏవో స్వర్ణ, ఏపిఎం శైలజ,పిఆర్ ఏఈ మౌనిక, ఎస్ఐ ముత్తయ్య,ఏఈవోలు, ఉపాధిహామీ అధికారులు,పంచాయతీ కార్యదర్శి ప్రవీణ్, మండల అధ్యక్షులు చక్కర వీరారెడ్డి, కుందూరు శ్రీనివాసరెడ్డి, ముడెం గోపిరెడ్డి, రాంబాబురెడ్డి, ఆదినారాయణరెడ్డి, గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఘనంగా 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు





చింతపల్లి, మేజర్‌న్యూస్ : చింతపల్లి మండల వ్యాప్తంగా 76 వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ప్రజలు ఘనంగా జరుపుకున్నారు.చాకలిశేరిపల్లి గ్రామంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు మంగ్త, ఉపాధ్యాయురాలు అన్నపూర్ణ, గ్రామపంచాయతీ సెక్రెటరీ సతీష్ రెడ్డి, అంగన్వాడి టీచర్ సమీనా బేగం, ఆశా వర్కర్ అలివేలు, ఆయా మాచర్ల యాదమ్మ, కుమ్మరి లచ్చమ్మ, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు మాచర్ల శ్రీశైలం, బోల్లగొని జంగయ్య, మాజీ ఉపసర్పంచ్ శ్రీను, ఆకుల శీను, ఆకుల జలతయ్య, బోల్లగొని మల్లయ్య, పగడాల వెంకటయ్య, సైదులు, బిచ్చయ్య, వెంకటయ్య, బూడిది శ్రీకాంత్, పగడాల రమేష్, పగడాల గోపాల్, పగడాల సతీష్, పగడాల పకీర్, పగడాల వినోద్, ముచ్చర్ల శంకరయ్య, పుప్పాల జంగయ్య, బూడిది లింగం, పగడాల రామకృష్ణ, సిద్ధగొని సైదులు, కేశగొని సందీప్, అశోక్, పగడాల శంకర్, పగడాల శివ, పగడాల మధు, గ్యార పుల్లయ్య, పగడాల అభి తదితరులు ఉన్నారు. అదేవిధంగా గ్రామంలోని ప్రభుత్వ పాఠశాల, అంగన్వాడి స్కూల్, డాక్టర్ .బి.ఆర్ అంబేద్కర్, బాబు జగ్జీవన్ రావ్ విగ్రహాల వద్ద జెండా ఆవిష్కరణ చేశారు. గ్రామ ప్రజలు పాల్గొన్నారు. గ్రామంలోని విద్యార్థులకు గ్రామానికి చెందిన మాచర్ల శ్రీశైలం విద్యార్థులకు టై,బెల్టు, షూస్ పంపిణీ చేసి బహుమతులు అందజేశారు.

# ఉమ్మడి జిల్లాలో 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

(మొదటిపేజీ తరువాయి)

లబ్ధిదారులకు ఆరు లక్షల 48 వేల సిలిండర్లు ఇవ్వడం జరిగిందని తెలిపారు. జిల్లాలో ఇప్పటివరకు రెండు లక్షల 33 వేల 981 మంది రైతులకు 2044 కోట్ల 83 లక్షల రూపాయలు రుణమాఫీ చేయడం జరిగిందన్నారు. ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా మహిళల స్వయం సహాయక సంఘాల సభ్యులను బలోపేతం చేయడానికి కృషి చేస్తున్నామన్నారు. రోడ్లు భవనాలా ద్వారా 870 కోట్ల రూపాయలు మంజూరు చేయడం జరిగిందన్నారు. రైతులకు మద్దతు ధర చెల్లించడంతోపాటు ఆహార భద్రత కార్డులు ఉన్నవారికి సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు తెలిపారు. గృహజ్యోతి పథకం ద్వారా అర్హులైన పేద కుటుంబాలకు 200 యూనిట్ల లోపు విద్యుత్తును ఉచితంగా అందజేస్తున్నట్లు తెలిపారు. జిల్లాలో శాంతి భద్రతల పరిరక్షణలో పోలీస్ శాఖ అత్యంత ప్రతిష్టాత్మకంగా అమలు పరుస్తున్న ఫ్రెండ్లీ పోలీసింగ్ విధానాన్ని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకురావడానికి, మహిళల రక్షణ కోసం మూడు సీట్లు సమర్థవంతంగా పనిచేస్తున్నాయన్నారు. తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ ఫలాలు హర్రులైన వారందరికీ అందేలా అధికారులు కృషి చేయాలన్నారు.ప్రభుత్వ పథకాల సమాచారాన్ని ఎప్పటికప్పుడు ప్రజలకు చేరవేసి జిల్లా ప్రజలను చైతన్య పరుస్తున్న పత్రిక ప్రతినిధులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ, జాయింట్ కలెక్టర్, మున్సిపల్ చైర్మన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వివిధ పాఠశాలల విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి.

(మొదటిపేజీ తరువాయి)

**మహాలక్ష్మి పథకం :**

మన జిల్లాలో ఇప్పటివరకు బస్సులలో 1 కోటి 4 లక్షల 96 వేల 322 మహిళా ప్రయాణికులకు 53 కోట్ల 5 లక్షల రూపాయలతో ఉచిత ప్రయాణం కల్పించనైనది. మహా లక్ష్మి పథకం ద్వారా మహిళా సాధికరత, వంట గ్యాస్ సిలిండర్ ను తక్కువ ధరకు అందించాలని ఉద్దేశ్యంతో 500 రూపాయలకు సబ్సిడీ సిలిండర్ ఇవ్వాలని సంకల్పించి, అందులో భాగంగా మన జిల్లాలో 1 లక్ష 24 వెల 899 మంది మహా లక్ష్మి పథకం క్రింద అర్హులుగా గుర్తించి, 4 లక్షల 54 వేల 299 సిలిండర్ల ను అందచేసి 13 కోట్ల 96 లక్ష రూపాయలను వారి ఖాతాలలో సబ్సిడీ మొత్తమును జమ చేయడం జరిగింది. జిల్లా ప్రజలలో సాంఘిక దురాచారాలపై అన్నీ ముఖ్యమైన ప్రాంతాలలో సాంస్కృతిక ప్రదర్శనలు ఇస్తూ ప్రజలలో సరియైన అవగాహన కల్పిస్తున్నారు. యాదాద్రి భువనగిరి జిల్లాలో పరిపాలనను ప్రజలకు చేరువగా తీసుకెళ్ళి అభివృద్ధి ఫలాలను ప్రజలందరికి అందేటట్లు చేయడానికి సహకరిస్తున్న గౌరవ ప్రజాప్రతినిధులు, అధికారులు, అనధికారులు, పాత్రికేయులు, బ్యాంకర్లకు మరియు శాంతి భద్రతలు పరిరక్షిస్తున్న పోలీస్ అధికారులకు ఈ సందర్భంగా కృతజ్ఞతలు, విద్యార్థిని విద్యార్థులకు శుభాశీస్సులు తెలియచేస్తూ ఇదే స్ఫూర్తితో అందరము కలిసికట్టుగా పనిచేసి మన జిల్లా సర్వతోముఖాభివృద్ధికి పాటుపడదాం. ఆ దిశలో మనమందరం అంకితమై శ్రమిస్తూ. తెలంగాణ రాష్ట్రంలో యాదాద్రి భువనగిరి జిల్లా ను అగ్రగామి గా నిలుపుదాం.

# ప్రతి పేదవాడి కళ్ళలో ఆనందం నింపడమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం

(మొదటిపేజీ తరువాయి)

పత్రాలను లబ్ధిదారులకు అం దజేశారు.ఈ కార్య క్రమంలో తుంగ తుర్తి మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి, పిఎసి ఎస్ చైర్‌పర్సన్ నాగం జయసుధ సుధాకర్ రెడ్డి, మం డల ప్రత్యేక అధికారి బాలు, తహసిల్దార్ శ్రీనివాసరావు, ఎంపీడీవో సునీత, వ్యవసాయ అధికారి మురళి బాబు, ఎంపిఓ శశికళ, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షు లు నాగం సుధాకర్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పసుల అశోక్ యాదవ్, ప్రధాన కార్యదర్శి బంటు బద్రి, నాయకులు గుగులోత్ కృష్ణా నాయక్, శంకర్ నాయక్, సజ్జన్ నాయక్, ఆయా శాఖల అధికారులు,పంచాయతీ కార్యదర్శులు, ఆర్ఐలు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి : బొక్క జైపాల్ రెడ్డి



బీబీనగర్,మేజర్,న్యూస్ః యువత అత్యంత ప్రమాదకరమైన డ్రగ్స్ గంజాయి వంటి మత్తు పదార్థాలకు చాల దూరంగా ఉండాలని రైతు సమన్వయ సమితి మండల మాజీ కోఆర్డినేటర్ బొక్క జైపాల్ రెడ్డి అన్నారు.ఆదివారం మండల పరిధి గుర్రాలదండి గ్రామంలో ఆర్‌పీఎస్ క్రికెట్ టోర్నమెంట్ ఫైనల్ మ్యాచ్‌ని బొక్క జైపాల్ రెడ్డి చేతుల మీదగా ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో యువత అన్ని రంగాల్లో రాణించాలని చెడు అలవాట్లకు పాల్పడవద్దని సూచించారు.గ్రామీణ క్రీడలు మానసికంగా ఉల్లాసంతో పాటు శారీరకంగా దృఢంగా తయారు కావడానికి ఎంతగానో దోహదపడతాయని తెలిపారు.క్రీడా స్ఫూర్తిని అలవర్చుకొని ముందుకు సాగాలని అన్నారు.ఈ కార్యక్రమంలో భువనగిరి మార్కెట్ కమిటి మాజీ చైర్మన్ కొలను లావణ్యదేవేందర్ రెడ్డి,మాజీ సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు మంచాల రవికుమార్,మాజీ ఉప సర్పంచ్ వంగూని శ్రీనివాస్,బీఆర్ఎస్వీ జిల్లా ప్రధాన కార్యదర్శి జక్కి నగేష్,దొంతిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి,రమేష్,తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు



మునుగోడు, మేజర్‌న్యూస్ : మండలంలోని వివిధ ప్రభుత్వ కార్యాలయాలలో ఆదివారం 76వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా జాతీయ జెండాను రెపరెపలాడుంది. మండల తహసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ ఎం.నరేందర్ జాతీయ జెండాను ఆవిష్కరించగా, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో టీ.శాంత కుమారి, స్థానిక పోలీస్ స్టేషన్లో ఎస్సై ఇరుగు రవి జాతీయ జెండాను ఆవిష్కరించారు. మండల వ్యవసాయ అధికారి కార్యాలయంలో ఏడిఏ వేణుగోపాల్, ఐకెపి కార్యాలయంలో ఏపియం దాసరి మైసేశ్వర రావు జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఐసిడిఎస్ కార్యాలయంలో సిడిపిఓ లావణ్య మునుగోడు మేజర్ గ్రామ పంచాయతీ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శి పి.రాజశేఖర్ రెడ్డి జాతీయ జెండా ఆవిష్కరించారు.



**చండూర్ :** తెలంగాణ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా మండలంలోని ఉడతల పెల్లి గ్రామాన్ని పైలెట్ గ్రామముగా ఎంపిక చేశారు. ఆదివారం విజిల్ ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన ఇందిరమ్మ ఇళ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు, రైతు భరోసా పథకాల ప్రారంభ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రామ కృష్ణ ప్రత్యేక అధికారిగా నియమించారు. అనంతరం ప్రత్యేక అధికారి అధ్యక్షులు జరిగిన సమావేశంలో లబ్ధిదారులకు ధ్రువీకరణ పత్రాలు అందజేశారు. ఉడతల పల్లి గ్రామంలో 193 లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్లు, 919 రైతులకు రైతులకు భరోసా, 13 ఇందిరమ్మ ఆత్మీయ భరోసా,44 రేషన్ కార్డులు 163 మంది లబ్ధిదారులకు పాత రేషన్ కార్డుల లో సభ్యుల పేర్లు నమోదు చేయడం జరిగింది. అనంతరం ఈ సందర్భంగా స్థానిక శాసన సభ్యులు కోమటి రెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి చిత్రపటానికి గ్రామస్తులుపాలాభిషేకం చేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమానికి చండూరు ఆర్డీవో శ్రీదేవి ముఖ్య అతిథిగా హాజరైనారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రామిరెడ్డి, తాసిల్దార్ దశరథ, ఏఓ చంద్రకళ, ఎంపీవో మాధవరెడ్డి, ఏపిఓ శ్రీనివాస్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కొరిమి ఓంకారము, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు సుజావుద్దీన్, పొలు వెంకట్ రెడ్డి, అబ్బన బోయిన లింగయ్య యాదవ్, బూతరాజు ఆంజనేయులు, సాపిడిరాములు, పంచాయితీ కార్యదర్శి, ఇందిరమ్మ కమిటి సభ్యులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

**చండూర్ :** 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు పురస్కరించుకొని చండూరు



మండలంలో అన్ని ప్రభుత్వ ప్రైవేట్ కార్యాలయంలో గణతంత్ర దినోత్సవం సందర్భంగా జాతీయ జెండాలను ఆవిష్కరించారు. ఆర్డీవో కార్యాలయం వద్ద శ్రీదేవి, చండూర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎన్ వెంకటయ్య, తాసిల్దార్ దశరథ, ఎంపీడీవో రామ్ రెడ్డి, ఎస్ఐ ఎన్ వెంకన్న గౌడ్, మున్సిపల్ చైర్ పర్సన్ తోకల చంద్రకళ వెంకన్న, పట్టణ అధ్యక్షులు అనంత చంద్రశేఖర్ గౌడ్, కోడి శ్రీనివాసులు, కోడి వెంకన్న, తోట నరసింహాచారి, జి.శేఖర్, అన్ని గ్రామాలలో పంచాయతీ కార్యదర్శులు త్రివర్ణ పతాకాలు ఎగరవేశారు.

**హాలియా :** నల్గొండ జిల్లా నాగార్జునసాగర్ నియోజకవర్గ హాలియా తాసిల్దార్ కార్యాలయంలో 76 గణతంత్ర దినోత్సవం ఘనంగా నిర్వహించడం జరిగింది. తదనంతరం ఎమ్మార్వో రఘు మాట్లాడుతూ దేశానికి 1947 ఆగస్టు 15న స్వాతంత్రం సిద్ధించింది.. అలాగే 1950 జనవరి 26 నుంచి రాజ్యాంగం అమల్లోకి వచ్చింది... కాబట్టి ప్రతి సవంత్సరం అదే తేదీన రిపబ్లిక్ డే జరుపుకుంటున్నామని భావిస్తారు. అయితే దీని వెనుక బలమైన కారణం ఉంది. వాస్తవానికి భారత రాజ్యాంగాన్ని 1949 నవంబరు 26నే ఆమోదించారు. దీనిని అమలు చేసే తేదీకి ఒక ప్రాముఖ్యత ఉండాలనే ఉద్దేశంతో రెండు నెలలు ఆగారు. జనవరి 26, 1950 నుంచి బ్రిటీష్ కాలంనాటి భారత ప్రభుత్వ చట్టం 1935 రద్దయ్యి, భారతదేశం సర్వసత్తాక, సామ్యవాద, లౌకిక, ప్రజాస్వామ్య, గణతంత్ర రాజ్యంగా అవతరించింది



మన దేశ విధివిధానాల రూపకల్పన లో స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత దేశానికి రాజ్యాంగం ఉండాలని భావించిన నాటి దార్శనికులు, మేధావులు రాజ్యాంగ పరిషత్‌ను ఏర్పాటుచేశారు. దీనికి అధ్యక్షుడిగా డాక్టర్ బాబూ రాజేంద్రప్రసాద్‌ను ఎన్నికోగా, రాజ్యాంగ రచనా ముసాయిదా కమిటీ ఛైర్మన్‌గా డాక్టర్ అంబేద్కర్ ఛైర్మన్‌ను నియమించారు. రాజ్యాంగ రచన ప్రజాస్వామ్య విధానంలో ఉండేలా భిన్నత్వ ప్రజలలోని సమానత్వ భావనను పెపొందించేలా చివరి వరకు తానే బాధ్యతగా తీసుకుని ప్రపంచ దేశాలకే ఆదర్శమైన అతి పెద్ద లిఖిత రాజ్యాంగాన్ని రూపొందించారు. అనేక సవరణల అనంతరం, 1949 నవంబర్ 26న దీనిని రాజ్యాంగ పరిషత్ ఆమోదించింది. భారత రాజ్యాంగాన్ని రూపొందించేందుకు రెండు సంవత్సరాల, 11 నెలల, 18 రోజుల కాలం పట్టింది. ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య రాజ్యాంగాన్ని రూపొందించారు. భారత రాజ్యాంగం జనవరి 26, 1950 నుంచి అమలులోకి వచ్చింది. ఈ రోజున భారత ప్రజలందరూ సంపూర్ణ స్వేచ్ఛ, సమానత్వం, లౌకికతత్వం, న్యాయాన్ని పూర్తి స్థాయిలో ఒక హక్కుగా పొందడం జరిగింది. కుల, మత, లింగ వర్ణ వివక్ష లేకుండా ప్రజలందరికీ ప్రాథమిక హక్కులను రాజ్యాంగంలో కల్పించారు. అలాగే ప్రతి పౌరుడు దేశసేవకు, దేశాభివృద్ధికి పాటుపడేలా బాధ్యతలను కలిగి ఉండాలని అందులో పొందుపరిచారు. వీటన్నింటకీ గుర్తుచేసుకుంటా రాజ్యాంగం అమలులోకి వచ్చిన రోజే గణతంత్ర దినోత్సవంగా జరుపుకుంటాం. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో రఘు. ఆర్ఐ నవీన్ మిత్ర ఏఆర్ఐ అశోక్ రెడ్డి, అనిల్, వెంకన్న, పూర్ణచంద్రరావు, జోష్, అంజిరెడ్డి క్రాంతి సతీష్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

**బీబీనగర్ :** 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలను మండల వ్యాప్తంగా ఆదివారం



ఘనంగా నిర్వహించారు.మండలకేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో శ్రీధర్, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ శ్రీనివాస్ రెడ్డి,పీఏసీఎస్ కార్యాలయంలో చైర్మన్ మెట్టు శ్రీనివాస్ రెడ్డిలతో పాటు కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షుడు సత్తిరెడ్డి,బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రాచమల్ల శ్రీనివాస్‌లు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.అనంతరం స్వీట్లు పంపిణీ చేశారు. అదేవిధంగా తహసీల్దార్ కార్యాలయంలో పిల్లలకు నోటు బుక్స్ పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో నాయకులు పంజాల రామాంజనేయులు గౌడ్,గోళి పింగల్ రెడ్డి,పొట్టోళ్ల శ్యామ్ గౌడ్,గోళి నరేందర్ రెడ్డి,మల్లగారి శ్రీనివాస్,పంజాల పెంటయ్య గౌడ్,ఎండి అక్బర్,కాసుల రఘునందన్ గౌడ్,ఎండి మోయిన్,పిట్టల శ్రీనివాస్,పొట్ట వెంకటేష్,కాసుల ఆజయ్ గౌడ్,భాస్కర్,పొట్ట శరత్,తదితరులు పాల్గొన్నారు.

**హుజూర్‌నగర్‌రూరల్ :** పట్టణంతో పాటు మండలంలోని వివిధ గ్రామాల్లో ప్రభుత్వ



కార్యాలయాలతో పాటు వివిధ ప్రైవేట్ విద్యాసంస్థల్లో,రాజకీయ పార్టీల కార్యాలయాల్లో 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఆర్డీవో కార్యాలయంలో ఆర్డీవో శ్రీనివాసులు, తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్ధార్ నాగార్జునరెడ్డి, మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ శ్రీనివాస్‌రెడ్డి, కోర్టులో సీనియర్ సివిల్ జడ్జి జిట్టా శ్యాంకుమార్,ఎంపిడివో కార్యాలయంలో ఎంపిడివో లావణ్య, పోలీస్టేషన్‌లో ఎస్ఐ ముత్తయ్య,వి.వి.యం పాఠశాలలో మున్సిపల్ వైస్ చైర్మన్ కోతి సంపత్‌రెడ్డి,విద్యుత్ డివిజన్ కార్యాలయంలో డీఈ వెంకటకృష్ణయ్యలుఆయా కార్యాలయాల్లో జాతీయ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ గెల్లి అర్చనరవి, కౌన్సిలర్లు,వివిధ శాఖల అధికారులు,పంచాయతీ కార్యదర్శులు,రాజకీయ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

**చింతలపాలెం :** మండల వ్యాప్తంగా 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు.తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్ధార్ సురేందర్‌రెడ్డి, పోలీస్టేషన్‌లో ఎస్ఐ అంతిరెడ్డి, ఎంపిడివో కార్యాలయంలో ఎంపిడివో భూపాల్‌రెడ్డిలు పాల్గొని జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం విద్యార్ధులకు నోట్ పుస్తకాలు,పెన్నులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఏవో శశాంక్,ఎంఈవో శ్రీనివాస్,డిసిసిబి డైరక్టర్ రంగాచారి, మండల కాంగ్రెస్ పార్టీ



వర్కింగ్ ప్రెసిడెంట్ ఇంద్రారెడ్డి, నాయకులు ఉస్తేల నారాయణరెడ్డి, రవి,వీరబాబు, గుడిసె వెంకటరెడ్డి, అంబటి రామకృష్ణారెడ్డి, సుందర్ మల్లేశ్వర్‌రెడ్డి, పిఏసిఎస్ చైర్మన్లు, పంచాయతీ కా ర్య ద ర్శు లు, అధికారులు పాల్గొన్నారు.

అడ్డగూడూర్ : అడ్డగూడూర్ మండలంలోని తహశీల్దార్,ఎంపిడివో,పోలిస్ స్టేషన్,



ప్రభుత్వ హాస్పిటల్,వ్యవసాయ ,వెటర్నరీ, వివిధ పభ్రుత్వ కార్యలయంలో మరియు కాంగ్రెస్,బిఆర్ఎస్ ,బిజెపి పార్టి కార్యలయంలలో 76 వ ఘుణతంత్రదినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో ప్రభుత్వఅధికారులు, ప్రజాప్రతినిధులు, రాజకీయ నాయకులూ తదితరులు పాల్గొన్నారు.

**తిరుమలగిరి :** తిరుమలగిరి పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కలాశాల,జిల్లా



పరిషత్ పాఠశాల, టియుడబ్ల్యూజెహెచ్ కార్యలయం,కాంగ్రెస్ పార్టి కార్యలయాలలో జరిగిన 76వ ఘణతంత్రదినోత్సవ వేడుకల్లో తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామెల్ ముఖ్యఅతిథిగా పాల్గొని జాతియ జెండాను ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడుతూ అంబెద్కర్ ఆశయాలను సాదిస్తామని అన్నారు. తుంగతుర్తి అభివృద్ధి దిశగా పయనిస్తున్నదని అన్నారు. ఈ కార్యక్రమంలో పత్రికా విలేకరులూ, ప్రజాప్రతినిధులు, అధికారులూ, పార్టి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

**కనగల్ :** మండల వ్యాప్తంగా 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించుకున్నారు.తహాసీల్దారు కార్యలయంలో తహాసీల్దారు పద్మ,మండల పరిషత్ కార్యలయంలో ఎంపీడీవో జయరాం,కనగల్ పోలీస్ స్టేషన్‌లో హౌజు ఆఫీసర్ విష్ణు మూర్తి,వెలుగు కార్యలయంలో ఏపీఎం హరి,పీఏసీఎస్‌లో చైర్మన్ వంగాల సహదేవరెడ్డి,ఎంఆర్సీలో ఎంఈవో పద్మ, విద్యుత్ కార్యలయంలో ఏఈ ఆర్ఎన్‌జే కుమార్,వ్యవసాయ కార్యలయంలో ఏవో అమరేందర్‌గౌడ్, వైద్యశాలలో డాక్టర్ రామకృష్ణ,పశువైద్యశాలలో డాక్టర్ బాబు,కనగల్ హైస్కూల్‌లో ప్రదానోపాధ్యాయులు విజయ భార్గవి,గ్రామీణ వికాస బ్యాంకులో మేనేజర్ మాడుగుల యాదగిరి,కనగల్ గ్రామపంచాయితీ కార్యలయంలో కార్యదర్శి వీరబాబు,అంగన్ వాడీ కేంద్రాల్లో టీచర్లు సూజత,శ్రీదేవి,రాజ్యం,రేణుక,ఆయా జీపీలో కార్యదర్శులు,జాతీయ జెండాను ఎగరవేసి జాతీయ గీతాన్ని ఆలపించారు. ఆయా కార్యక్రమాల్లో సూపరింటెండెంట్ అండాలు, ఎంపీవో సుమలత,డీటీ పార్వతమ్మ, ఆర్ఐ సునిత,ఏఆర్ఐ యాదగిరి,విఙ్ఞేశ్వర్‌రెడ్డి,కార్యలయ సిబ్బంది పాల్గొన్నారు.



విద్యావాలంటర్‌కు 4 నెలల వేతనం అందజేసి

## మరోసారి మానవత్వం చాటుకున్న వేదిరే బ్రదర్స్





మునుగోడు, మేజర్‌న్యూస్ : మండలంలోని కొంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయ కొరత వలన పాఠశాల విద్యార్థులకు చదువు ఇబ్బంది కాకుదనే ఉద్దేశ్యంతో స్థానికులు విద్య వాలంటర్‌ను నియమించాలని వెదిరే బ్రదర్స్ దృష్టికి తీసుకువెళ్ళారు. విద్యకు మొదటి ప్రాధాన్యతను ఇవ్వాలనే దృఢ సంకల్పంతో ముందుకు వచ్చి వాలంటీర్‌గా జీడిమడ్ల జ్ఞానేశ్వరిని నియమించి నెలకు రూ.15,000/- ఇస్తామని హామీ ఇచ్చారు.ఇచ్చిన హామీ మేరకు నాలుగు నెలలకు గాను ఆదివారం ఆమెకు రూ.60,000/- రూపాయలను అందజేసి మానవత్వం చాటుకున్నారు.ఈ సందర్భంగా 4 నెలల వేతనం అందజేసిన వేదిర్ బ్రదర్స్‌కు ఆమె ప్రత్యేక ఆమె కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం కొంపల్లి గ్రామానికి చెందిన భీమనపల్లి యాదయ్య శనివారం అకాల మరణం చెందారు.విషయం తెలుసుకున్న వేదిరే బ్రదర్స్ భీమనపల్లి యాదయ్య పార్థివ దేహానికి పూల మాలలు వేసి నివాళులర్పించి ప్రగాఢ సానుభూతి తెలిపారు.అనంతరం మృతిని కుటుంబానికి మనోధైర్యం ఇస్తూ, మీకు ఎలాంటి కష్టం వచ్చిన తోడుగా మేము ఉన్నామంటూ భరోసా కల్పించి తమ వంతు ఆర్థిక సహాయంగా 20,000/- రూపాయలను అందజేశారు.ఈ కార్యక్రమంలో వెదిరే పూలమ్మ ఫౌండేషన్ చైర్మన్ వేదిరే మేఘా రెడ్డి, వెదిరే విజేందర్ రెడ్డి, మాజీ సర్పంచ్ జాల వెంకన్న,గ్రామ శాఖ అద్యక్షుడు డాం యాదయ్య, సంకు శంకర్, జీడెమడ్ల యాదయ్య అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ మొగుదాల శ్యామల, వ్యవసాయ విస్తరణ అధికారి పాలకూరి యాదగిరి గౌడ్ గ్రామ పంచాయతీ కార్యదర్శి స్వామీ తదితరులు పాల్గొన్నారు.

పాఠశాల గ్రామ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్న వెదిరే బ్రదర్స్‌కి

## జ్ఞాపికను అందజేసిన యువకుడు



మునుగోడు, మేజర్‌న్యూస్ : మండలంలోని కొంపల్లి గ్రామం, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్న వేదిరే బ్రదర్స్‌కి గ్రామానికి చెందిన మొగుదాల శివ గౌడ్ గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఆదివారం స్కూల్ ఆవరణలో వేదిరే బ్రదర్స్‌కి జ్ఞాపికను అందజేశారు. ఈ సందర్భంగా వేదిరే పూలమ్మ ఫౌండేషన్ చైర్మన్ వేదిరే మేఘా రెడ్డి విజేందర్ రెడ్డిలు మొగుదాల శివ గౌడ్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ జాల వెంకన్న, శంకు శంకర్, అశోక్, బాజ మనోజ్, శ్యామల అభిమానులు పాల్గొన్నారు.

## పైలెట్ ప్రాజెక్టుగా కొరివేనిగూడెం గ్రామపంచాయతీ




హాలియా, మేజర్‌న్యూస్ : ప్రజా పాలనలో భాగంగా నల్లగొండ జిల్లా నాగార్జున సాగర్ నియోజకవర్గంలో అనుముల మండలం పరిధిలోని కొరివేనిగూడెం గ్రామపంచాయతీ పైలెట్ ప్రాజెక్టుగా తీసుకొని నిరుపేదలకి తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన 6 గ్యారంటీలో నాలుగు గ్యారంటీలు ఇందిరమ్మ రైతు భరోసా, ఇందిరమ్మ ఇల్లు, రేషన్ కార్డ్స్, రైతుబంధు, అర్హులైన అందరికీ ధ్రువీకరణ పత్రాలు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో అనుమల మండల స్పెషల్ ఆఫీసర్ బిక్షపతి, ఎమ్మార్వో రఘు, ఎంపీడీవో సుజాత, ఏవో సరిత, కాంగ్రెస్ పార్టీ అనుముల మండల అధ్యక్షుడు కుందూరు వెంకట్ రెడ్డి, ఫ్లోర్ లీడర్ చింతల చంద్రారెడ్డి, పసునూరి కిరణ్ రెడ్డి, పిల్లి ఆంజనేయులు, నకిరేకంటి సైదులు మాదిగ, అంజి, నరసింహ, వెంకన్న, సిబ్బంది, గ్రామ పెద్దమనుషులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## మెగా రక్తదాన శిబిరం



గరిడేపల్లి,మేజర్‌న్యూస్‌: 76వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని గరిడేపల్లి యూఏత్ ఆధ్వర్యంలో తలసేమియా పిల్లల కోసం తలసేమియా సికిల్ సెల్ సొసైటీ ఖమ్మం వారి సహకారంతో మెగా రక్తదాన శిబిరాన్ని ఆదివారం నిర్వహించారు.మెగా రక్తదాన శిబిరాన్ని ఎస్ఐ చలికంటి నరేష్, మాజీ జడ్ పిటిసి పెండెం శ్రీనివాస్‌గౌడ్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు త్రిపురం అంజన్‌రెడ్డిలు ప్రారంభించారు. రక్తదాన శిబిరంలో 60 మంది పాల్గొని రక్తదానం చేయడం ఇవ్వడం జరిగింది. మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కడియం వెంకటరెడ్డి రక్తదాతలకు పండ్లను అందచేశారు. కార్యక్రమంలో కానుగు హుస్సేన్,పిట్ట సైదులు,నకిరేకంటి సతీష్, కొత్తపల్లి రవి, చామకూరి హరీష్, నకిరేకంటి రవి, పిట్ట వీరేందర్, ఆలంపల్లి శేఖర్, బచ్చలకూరి నాగార్జున, నందిపాటి రవి, ఉడుముల నవీన్, గుడిపూరి వినేష్, బరిగల విజయ్‌కుమార్,మాతంగి గోపి, బాబు, గుండు సైదులు,కొప్పుల శ్రీనివాసరెడ్డి, మచ్చ హుస్సేన్,మాచర్ల రవి, అనిల్,మాతంగి దావీద్, ఆదాం, పిట్ట బంటి పాల్గొన్నారు.

## ఉత్తమ ఆరోగ్య ప్రశంసపత్రం అందుకున్న గురుప్రసాద్



గరిడేపల్లి, మేజర్‌న్యూస్ : జిల్లా కేంద్రంలో జరిగిన 76వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా మండలంలోని కల్మల్‌చెర్వు గ్రామానికి చెందిన అమ్మనబోయిన గురు ప్రసాద్ ఉత్తమ ఆరోగ్య మిత్ర ప్రశంసాపత్రాన్ని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్‌పవార్ చేతుల మీదుగా ఆదివారం అందుకోవడం జరిగింది. కాగా గురుప్రసాద్ కల్మల్‌చెర్వు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో కొంతకాలం పనిచేసి, ప్రస్తుతం హుజూర్‌నగర్ ప్రభుత్వ ఆసుపత్రిలో విధులు నిర్వహిస్తున్నారు. ఉత్తమ ప్రశంసా పత్రం అందుకోవడం చాలా గర్వంగా ఉందన్నారు. గురుప్రసాద్‌కు ఉత్తమ ఆరోగ్య మిత్ర అవార్డు రావడం పట్ల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## గ్రామీణ ప్రాంతాల్లో క్రీడలను ప్రోత్సహిస్తాం



బీబీనగర్,మేజర్,న్యూస్‌: గ్రామీణ ప్రాంతాల్లో క్రీడలను పూర్తి స్థాయిల్లో ప్రోత్సహిస్తామని బీజేవైఎం రాష్ట్ర ఉపాధ్యక్షులు అంబాటి తరుణ్ రెడ్డి అన్నారు.ఆదివారం మండలంలోని చిన్నరావులపల్లి గ్రామంలో శ్రీ రామలింగేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా క్రికేట్ చోర్నమెంట్‌ను చేగువేరా యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయగా ముఖ్య అతిథిగా బీజేవైఎం రాష్ట్ర ఉపాధ్యక్షులు అంబాటి తరుణ్ రెడ్డి పాల్గొని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ యువకలు క్రీడా రంగాల్లో రాణించాలని అన్నారు.యువతు చెడు మార్గంలో పయణించకుండా భవిష్యత్తులో ఉన్నత స్థానాన్ని పొందడానికి కృషి చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో యూత్ అధ్యక్షులు మామిండ్లల భారత్,పబ్బతి రాంప్రసాద్, సంతోష్,మాజీ సర్పంచ్ బక్కన బాలమణిదేవాదస్, సురేష్,విశ్వనాద్, బాలరాజ్, శ్రీకాంత్, సతీష్,తదితరులు పాల్గొన్నారు.

## సంక్షేమ పథకాలకు ఎంపికైన లబ్ధిదారులకు పట్టాల పంపిణీ




గరిడేపల్లి,మేజర్‌న్యూస్‌: మండల కేంద్రంలో రైతుభరోసా, నూతన రేషన్‌కార్డులు,ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్లు నాలుగు సంక్షేమ పథకాలకు ఎంపికైన లబ్ధిదారులకు ఆదివారం మండల తహసీల్దార్ బండ కవిత పట్టాలను పంపిణీ చేశారు. నూతన రేషన్ కార్డులు 290 మందికి, ఇందిరమ్మ ఇండ్లు 635 మందికి, ఇందిరమ్మ ఆత్మీయ భరోసాకు 186 మందిని, రైతు భరోసాకు 3053 మంది రైతులకు గుర్తించినట్లు తెలిపారు. గ్రామానికి ప్రధాని సైదులుతో పాటు మరికొందరు సంక్షేమ పథకాలను పేదవాళ్లకు ఇవ్వకుండా ఉన్నవాళ్లకు ఇస్తున్నారని ఇదెక్కడి న్యాయమని అధికారులతో వాగ్వివాదానికి దిగారు.అర్హత ఉండి లిస్టులో పేరురానీ లబ్ధిదారులు అధికారులను నిలదీశారు. కార్యక్రమంలో మాజీ జడ్‌పిటిసి పెండెం శ్రీనివాస్ గౌడ్,మాజీ సర్పంచ్ అంజన్‌రెడ్డి, ప్రత్యేక అధికారి శ్యాంసుందర్‌ప్రసాద్,ఎంపిడివో సరోజ,ఎంపివో హరిసింగ్,ఏపివో సురేష్,ఏవో ప్రతీంకుమార్, పంచాయతీ కార్యదర్శి నాగేశ్వరరావు పాల్గొన్నారు.

## నూతన క్యాలెండ్ అవిష్కరణ



కనగల్,మేజర్‌న్యూస్‌: మండల పరిషత్ కార్యలయంలో తెలంగాణ టేక్నికల్ అసిస్టేంట్స్ అసోసియోషన్ నల్లగొండ వారు ఆదివారం మండల పరిషత్ కార్యలయంలో నూతన సంవత్సర క్యాలెండర్,డైరీని అవిష్కరించారు.కార్యక్రమంలో ఎంపీడీవో జయరాం,సూపరిండెంట్ అండాలు,ఎంపీవో సుమలత,ఎపీవో సుధాకర్,టీఏలజిల్లా అద్యక్షుడు మహేశ్వరం రమేష్,టీఏలు హరికృష్ణ,,పగిళ్ళ యాదయ్య,అద్దంకి యాదయ్య,తదితరులు పాల్గోన్నారు.

# ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు



నల్గొండ అర్బన్, మేజర్‌న్యూస్ : నల్లగొండ బీసీ సంక్షేమ సంఘం జిల్లా ఆధ్వర్యంలో పెదగడియారం వద్ద మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహం వద్ద జాతీయ జెండా ఆవిష్కరణ బీసీ సంక్షేమ సంఘం జాతీయ ఉపాధ్యక్షులు మిర్యాల యాదగిరి ఎగుర వేయడం జరిగింది. నల్లగొండ జిల్లా ప్రజలు సుఖశాంతులతో ఉండాలని అదేవిధం గా డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని అమలు చేయాలని బడుగు బలహీన వర్గాలకు నాయకత్వం సమానంగా జనవదమాషా ప్రకారం ఇచ్చే విధంగా పార్టీలు నడుము కట్టాలని కోరుకుంటూ ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు దుడుకు లక్ష్మీనారాయణ, ప్రధాన కార్యదర్శ అల్లి వేణు యాదవ్, జిల్లా కోశాధికారి జేరిపోతుల రమేష్ గౌడ్, బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధికార ప్రతినిధి పుట్ట ఎంకన్న గౌడ్, యువజన సంఘం జిల్లా అధ్యక్షులు మునాస ప్రసన్న కుమార్, మహిళా సంఘం అధ్యక్షురాలు సింగం లక్ష్మి, తెలంగాణ బెస్త సంఘం రాష్ట్ర అధ్యక్షులు గుండు వెంకటేశ్వర్లు, విశ్వబ్రాహ్మణ సంఘం రాష్ట్ర కార్యదర్శి కూరేళ్ల విజయకుమార్, మహిళా సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మామిడి పద్మ, ఉద్యోగుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బత్తుల శ్రీనివాస్, ఉద్యోగుల సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కనకయ్య, జిల్లా కార్యదర్శి వీరమల్ల నాగరాజు గౌడ్, యాదగిరి, పగిళ్ల సైదులు, వల్ల కీర్తి శ్రీనివాస్, మల్లెపోయిన సతీష్, పగిళ్ల కృష్ణ, చిర్రబోయిన వెంకన్న యాదవ్, తాళ్ల భద్రయ్య, వల్ల కీర్తి, యాదగిరి గోవర్ధన్, మచ్చ గిరి, మూడ సైదులు, పలనాటి మోహన్, శేఖర్, బొజ్జ దుర్గయ్య, బక్కతట్ల మోహన్ పాల్గొన్నారు.

***చింతపల్లి :*** చింతపల్లి మండల వ్యాప్తంగా 34 గ్రామాలలో 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ప్రజలు కన్నుల పండుగగా జరుపుకున్నారు. చింతపల్లి మండల కేంద్రంలో తహసీల్దార్ ఆఫీస్‌లో తహసిల్దార్ రమాకాంత్ శర్మ, మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో సుజాత, పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐ బి.యాదయ్య, రైతు వేదికలలో వ్యవసాయ అధికారులు, చింతపల్లి ప్రభుత్వ దావకానాలో డాక్టర్ ఇక్బాల్, మాల్ వెంకటేశ్వర్‌నగర్ ప్రభుత్వ దావకానాలో డాక్టర్ వంశీ, మాల్, వెంకటేశ్వర నగర్ వ్యవసాయ మార్కెట్లో సెక్రెటరీ వేణు కుమార్, చింతపల్లి గ్రామపంచాయతీలో స్పెషల్ ఆఫీసర్ సత్యనారాయణ, డాక్టర్ అలుక జైహింద్ రెడ్డి జూనియర్ కళాశాల, ఐసిడిఎస్ కార్యాలయం, ప్రభుత్వ హాస్టల్లో, మోడల్ స్కూల్, కస్తూర్బా పాఠశాల, చింతపల్లి మండలంలోని 34 గ్రామపంచాయతీల ఆవరణలో పంచాయతీ సెక్రటరీలు, ప్రభుత్వ పాఠశాలలు, ప్రైవేట్ పాఠశాలలు, మాల్ వి.టి.నగర్, ది రెయిన్‌బో గ్రూప్ ఆఫ్ స్కూల్, డైరెక్టర్ కాజ నవాజ్, ప్రిన్సిపాల్ వీరేశం, శాంతినికేతన్ స్కూల్ ప్రిన్సిపాల్ అండ్ కరస్పాండెంట్ బి.శ్రీనివాస్, సెంటు మైకేల్ స్కూల్, చింతపల్లి నాగార్జున స్కూల్, మాతృశ్రీ పాఠశాల, కురుమేడు సెంటు మేరీ, నవోదయ పాఠశాల, మాల్ భారతి జూనియర్ అండ్ డిగ్రీ కళాశాల, వెంకటేశ్వర డిగ్రీ కళాశాల, వెంకటేశ్వర జూనియర్ కాలేజ్‌లో జెండావిష్కరణ చేశారు. గోడకొండ్ల రిజర్వాయర్ ఎదురుగా ఉన్న శ్రీ పగడాల కనకయ్య మెమో రియల్ ఫౌండేషన్ చైర్మన్ పగడాల ముత్తు ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ చేశారు. గోడకండ్ల, చాకలిశేరీపెల్లి, తక్కలపల్లి, రోడిగడ్డ తండా, మాల్ వెంకటేశ్వర్ నగర్ గ్రామంలో జెండా పండుగను వైభవంగా నిర్వహించారు. మాల్ వెంకటేశ్వర్ నగర్‌లో వర్తక సంఘం ఆధ్వర్యంలో, స్వర్ణకారుల సంఘం ఆధ్వర్యంలో ఎల్ఐసి ఆఫీస్ బ్రాంచ్ మేనేజర్ శివకృష్ణ ఆధ్వర్యంలో జెండా పండుగ నిర్వహించారు. ఎల్ఐసి ఆఫీసులో మంచి ప్రతిభ కనబరిచిన ఏజెంట్లను ఘనంగా సన్మానించి, మెడల్స్ అందజేశారు. గోడకొండ్ల గ్రామంలో అంబేద్కర్ యూత్ ఫోర్స్ ఆధ్వర్యంలో గణతంత్ర వేడుకలు ఘనంగా నిర్వహించారు. మాల్, గోడకొండ్ల, పద్మశాలి సంఘం,పద్మావతి హాస్పిటల్, ఆపిల్ హాస్పిటల్, లైఫ్ స్టార్ హాస్పిటల్, లౌక్యశ్రీ హాస్పిటల్ డాక్టర్ లౌక్య రాజేష్ ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించారు. వృద్ధులకు స్వీట్లు, పండ్లు, బ్రెడ్డు పంపిణీ చేశారు. వివిధ గ్రామాల లో వివిధ పార్టీలకు చెందిన నాయకులు, అధికారులు, పలువురు ప్రముఖులు పాల్గొన్నారు. చిన్నారుల వేషధారణ పలువురుని ఆకట్టుకున్నాయి. ఉపాధ్యాయులు, అధికారులు, నాయకులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు. గోడకొండ్ల యువసేన యూత్ ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించారు. చైర్మన్ మల్లోజు జగన్ జెండావిష్కరణ చేశారు.



***కోదాడ :*** కోదాడ నియోజకవర్గ వ్యాప్తంగా ఆదివారం గణతంత్ర దినోత్సవ వేడుకలను వాడవాడలా ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి క్యాప్ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ప్రగతి మహిళా మండలంలో జరిగిన కార్యక్రమాలలో పాల్గొని జాతీయ జెండాను ఎగరవేశారు. అదేవిధంగా వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయం, తాసిల్దార్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో పాల్గొన్నారు. పిసిసి మెంబర్ చింతకుంట లక్ష్మీనారాయణ రెడ్డి, గ్రంథాలయ చైర్మన్ వంగవీటి రామారావు ఎర్నేని వెంకటరత్నం బాబు, పారా సీత య్యలు పాల్గొన్నారు. అదేవిధంగా అన్ని ప్రభుత్వ కార్యాలయాలలో ఆయా శాఖల అధికారులు జెండాలు ఎగరవేశారు. కోదాడ కోర్టులో న్యాయమూర్తులు జెండా ఎగరవేశారు. తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఓరుగంటి ప్రభాకర్ జెండా ఎగర వేశారు. పలు ప్రైవేటు కార్యాలయాలలో పార్టీ కార్యాలయాల్లో జెండాలు ఎగర వేశారు. అనేక కార్మిక సంఘాల ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించారు.





***నల్గొండ టౌన్ :*** శాసనమండలి సభ్యులు ఎం సి కోటి రెడ్డి గారు, జడ్పీ మాజీ



చైర్మన్ బండా నరేందర్ రెడ్డి, నల్గొండ, నకిరేకల్ మాజీ శాసనసభ్యులు, కంచర్ల భూపాల్ రెడ్డి, చిరుమర్తి లింగయ్య, రాష్ట్ర కార్పొరేషన్ మాజీ చైర్మన్ కటికం సత్తయ్య గౌడ్, నల్గొండ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్‌లు చీర పంకజ్ యాదవ్, బొర్ర సుధాకర్, మాజీ ఆర్వో మాలే శరణ్య రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ అధ్యక్షులు రేగట్టె మల్లికార్జున రెడ్డి, నల్గొండ మున్సిపల్ మాజీ చైర్మన్ మందడి సైదిరెడ్డి, ఫ్లోర్ లీడర్ అభిమన్యు శ్రీనివాస్, మాజీ ఎంపీపీ ఎస్కే కరీం పాషా, నారబోయిన బిక్షం, బొజ్జ వెంకన్న, బక్క పిచ్చయ్య, సింగం రామ్మోహన్, కంచనపల్లి రవీందర్ రావు మైనం శ్రీనివాస్, పట్టణ పార్టీ అధ్యక్షులు భువనగిరి దేవేందర్, నల్గొండ తిప్పర్తి కనగల్ పార్టీ అధ్యక్షులు దేప వెంకట్ రెడ్డి, పల్ రెడ్డి రవీందర్ రెడ్డి, అయితగోని యాదయ్య, కౌన్సిలర్ మారగోని గణేష్ కోఆప్షన్ సభ్యులు కొండూరు సత్యనారాయణ జమాల్ ఖాద్రి, రంజిత్, రావుల శ్రీనివాస్ రెడ్డి మెరుగు గోపి, మైనారిటీ ఇంచార్జ్ అన్వర్ పాషా, మాజీ ఎంపీటీసీలు సుంకిరెడ్డి వెంకటరెడ్డి ఊట్కూరు సందీప్ రెడ్డి, కడారి కృష్ణయ్య అవురేషి శ్రీను, బడుపుల శంకర్, వనపర్తి నాగేశ్వరరావు, కందుల లక్ష్మయ్య,లతీఫ్, శంషోద్దీన్, షరీఫ్, మహిళా నాయకులు సింగం లక్ష్మి మామిడి పద్మ యాట జయప్రద రెడ్డి, కొండ్రస్వరూప, కొప్పోలు విమలమ్మ, మల్లికంబ జయమ్మ, విద్యార్థి నాయకులు బొమ్మరబోయిన నాగార్జున, పెరిక యాదయ్య, దొడ్డి రమేష్ బొజ్జ సైదులు, ఎన్న నర్సిరెడ్డి దోటి అంజయ్య, పాలకూరి దశరధ, శ్యామ్ సుందర్, కంకణాల, వెంకటరెడ్డి కుందూరు ప్రవీణ్ రెడ్డి, మోదుగు రాజవర్ధన్ రెడ్డి, గంజి రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

***మర్రిగూడ :*** 76వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని మండల వ్యాప్తంగా జాతీయ జెండాను ఘనంగా ఎగురవేశారు. రక్షకబట నిలయంలో నాంపల్లి సర్కిల్ ఇన్స్‌పెక్టర్ నవీన్ కుమార్, ఎస్ఐ మునగాల కృష్ణారెడ్డి జాతీయ పథకాన్ని ఎగురవేశారు. మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో మునయ్య మువ్వన్నెల జెండాను ఎగరవేశారు. రెవెన్యూ కార్యాలయంలో డిప్యూటీ తాసిల్దార్ తారకరామన్ త్రివర్ణ పతాకాన్ని ఎగురవేశారు. కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, బీఆర్ఎస్ పార్టీ, బీజేపీ, సీపీఐ, సిపిఎం, వ్యవసాయ కార్యాలయంలో మండల వ్యవసాయ అధికారిని హేమలత, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎంఈఓ బిట్టు శ్రీనివాస్ పాల్గొని విద్యార్థులు ఉపాధ్యాయులతో కలిసి జాతీయ గీతాలాపన చేశారు. పశువుల దావకాన, గ్రంథాలయం, యువజన సంఘాలు, వాణిజ్య సంఘాలు జాతీయ జెండా కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.

## మంత్రి కోమటిరెడ్డి క్యాంపు కార్యాలయంలో

***నల్గొండ టౌన్ :*** పట్టణంలోని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి క్యాంప్ కార్యాలయంలో ఆదివారం 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుమ్ముల మోహన్ రెడ్డి ఈ సందర్భంగా జాతీయ జెండాను ఎగరవేశారు. ఈ కార్యక్రమంలో నల్గొండ మార్కెట్ కమిటీ చైర్మన్ జూకూరి రమేష్, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు గోపగాని మాధవి, కాంగ్రెస్ నాయకులు జూలకంటి శ్రీనివాస్, మందడి శ్రీనివాస్ రెడ్డి, కత్తుల కోటి, దుబ్బ అశోక్ సుందర్, ఇంతియాజ్, జూలకంటి సైదిరెడ్డి, శౌరయ్య, గాలి నాగరాజు, పిల్లి రమేష్ యాదవ్, కార్తీక్, చింతపల్లి గోపాల్, హరిప్రసాద్ పాల్గొన్నారు.



***తుర్కపల్లి :*** తుర్కపల్లి మండల కేంద్రంతో పాటు అన్ని గ్రామాల్లో 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలో తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ దేశ నాయక్ ఎంపీడీవో కార్యాలయంలో మండల స్పెషల్ ఆఫీసర్ జగదీష్ కుమార్ పోలీస్ స్టేషన్లో ఎస్సై తక్యుద్దీన్ పిఎసిఎస్ కార్యాలయంలో చైర్మన్ సింగిరెడ్డి నరసింహారెడ్డి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో హెచ్ఎం శ్రీనివాస్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ రుచిరా రెడ్డి పశు వైద్యశాలలో డాక్టర్ రామచంద్ర రెడ్డి వ్యవసాయ శాఖ కార్యాలయంలో ఏవో ఉమాశ్రీ విద్యుత్ సబ్స్టేషన్లో ఏఈ బిక్షపతి ఐకెపి కార్యాలయంలో ఏపీఎం యాదగిరి ఎంఈఓ కార్యాలయంలో ఎంఈఓ మాలతి కాంగ్రెస్ మండల పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షుడు ధనావత్ శంకర్ నాయక్ బిజెపి మండల పార్టీ కార్యాలయంలో శత్రు నాయక్ నాయక్ టిఆర్ఎస్ మండల పార్టీ కార్యాలయం లో అధ్యక్షుడు పిన్నపురెడ్డి నరేందర్ రెడ్డి ప్రధాన చౌరస్తాలో లంబడి హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు భూక్య సంతోష్ ,అన్ని గ్రామాల్లో గ్రామపంచాయతీ కార్యాలయాల్లో పంచాయతీ కార్యదర్శులు జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఝాన్సీ లక్ష్మీబాయి ఎంపీ ఓ వెంకటేశ్వర్లు సూపరిండెంట్ వినోద్ రెడ్డి డిప్యూటీ తాసిల్దార్ కల్పన ఆర్ఐలు జహంగీర్ రఘు రామారావు సీనియర్ అసిస్టెంట్ ప్రవీణ్ కుమార్ అన్ని శాఖల అధికారులు నాయకులు పాల్గొన్నారు.



***నూతనకల్ :*** మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని ఆయా గ్రామాలలో 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో సునీత, తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ శ్రీనివాసరావు, మండల పోలీస్ స్టేషన్ లో ఎస్సై మహేంద్రనాథ్, పిఎసిఎస్ కార్యాలయంలో పిఎసిఎస్ చైర్ పర్సన్ నాగం జయసుధ సుధాకర్ రెడ్డి, ఆరోగ్య కేంద్రంలో మండల వైద్యాధికారి ఆశ్రిత, పశు వైద్యశాలలో పశు వైద్యాధికారి రవికుమార్, వెలుగు కార్యాలయంలో ఏపీఎం రమణాకర్, మండల విద్యాధికారి కార్యాలయంలో విద్యాధికారి రాములు నాయక్, విద్యుత్ కార్యాలయంలో విద్యుత్ ఏఈ ప్రణయ్ కుమార్, మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండల పార్టీ అధ్యక్షులు నాగం సుధాకర్ రెడ్డి,బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు మున్న మల్లయ్య యాదవ్, ఆయా గ్రామాలలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, పంచాయతీ కార్యాలయాలలో పంచాయితీ కార్యదర్శులు, జాతీయ పతాక ఆవిష్కరణ చేశారు. గణతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని నిర్వహించిన క్రీడలలో గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకు బహుమతులను ప్రధానం చేశారు. ప్రత్యేకించి మండల కేంద్రంలోని నాగార్జున ఉన్నత పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులు గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించడంతోపాటు వివిధ రకాల పిరమిడ్స్ ను ప్రదర్శించి ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమాలలో ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులు,యువజన సంఘాల నాయకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# హెబ్రోన్ చర్చి వ్యవహారంలో రాజకీయ జోక్యం తగదు



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : కాంగ్రెస్ పార్టీ నుండి మాజీ ఎమ్మెల్సీ రాజేశ్వరరావును, క్రిస్టియన్ కార్పొరేషన్ చైర్మన్ దీపక్ జాన్ ను, కాంగ్రెస్ ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న వెంటనే సస్పెండ్ చేయాలని క్రైస్తవ ధర్మ ప్రచార పరిరక్షణ సమితి నేత జెరూసలేము మత్తయ్య అన్నారు. ఈ మేరకు ఆదివారం హైదర్గూడా ఎన్ఎస్ఎస్ భవనంలో ఆయన మీడియాతో మాట్లాడారు. తెలుగు రాష్ట్రాలలో అత్యదిక చర్చిలు కలిగి, సువార్త ప్రకటనే లక్ష్యంగా, దేవునియందు భయభక్తులతో ఇండిపెండెంట్గా పని చేస్తున్న ఏకైక క్రైస్తవ డినామినేషన్ గోల్కొండ హెబ్రోన్ చర్చి అన్నారు. అటువంటి హెబ్రోన్ చర్చిలో ట్రస్ట్, సొసైటీ గ్రూప్ ల మధ్య అంతర్గతంగా ఉన్న వివాదాలను సాకుగా తీసుకుని గత కొన్నేళ్లుగా దర్పల్లి రాజేశ్వరరావు (మాజీ ఎమ్మెల్సీ) చర్చిని ఆర్థికంగా దోచుకుంటున్నారని చెప్పారు. మొదట సొసైటీకి అనుకూలంగా కోర్టు తీర్పులు ఇప్పిస్తానని, గత బి ఆర్ ఎస్ పార్టీ ముఖ్యమంత్రి కెసిఆర్ తో లాబీయింగ్ చేస్తానని వీరా చారి వద్ద లక్షలాది రూపాయల పేద, దళిత క్రైస్తవ విశ్వాసుల చర్చి కానుకలు దోచుకున్నాడన్నారు. ప్రస్తుతం సీఎం రేవంత్ రెడ్డి, వేం నరేందర్ రెడ్డి, తీన్మార్ మల్లన్న, పిసిసి అధ్యక్షుడు మహేష్ గౌడ్ ల పేర్లు చెప్పి ట్రస్ట్ వారి వద్ద దోచుకుంటున్నాడని వెల్లడించారు. నేడు కోర్టు ద్వారా అధికారిక గుర్తింపు పొందిన రెండు వర్గాలు ఏకం కావడంతో దిక్కు తోచక రాజేశ్వరరావు బిజెపి అనుకూల రూబెన్, పీటర్ లు బిజెపి కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, బండి సంజయ్, ధర్మపురి అరవింద్ తదితరులతో డిసిసి, ఎసిపి లకు ఫోన్లు చేయించుకుని, మరియు మోహన్ బాబు, బాబురావు అనే డూప్లికేట్ క్రైస్తవ సంఘాల ప్రతినిధులను అడ్డం పెట్టుకొని హెబ్రోన్ చర్చిలో తిరిగి తన దోపిడీ కొనసాగించాలని కుట్రలు పన్నుతున్నాడని తెలిపారు. కావున ప్రభుత్వం, పోలీస్ రెవెన్యూ, మైనారిటీ శాఖలు ఇకపై హెబ్రోన్ చర్చిలో లోకల్, పొలిటికల్ పేరుతో రాజకీయం చేసే వారిని కఠినంగా శిక్షించాలని క్రైస్తవ దర్మ ప్రచార పరిరక్షణ సమితి తరవున సీఎం రేవంత్ రెడ్డిని డిమాండ్ చేస్తున్నామన్నారు. శనివారం సోమాజిగూడలో పత్రికా సమావేశం ఏర్పాటు చేసిన హెబ్రోన్ సంబంధం లేని దొంగల ముఠా వారిపై సోమవారం డి జి పి కి పిర్యాదు చేయనున్నామని జెరుషలేము మత్తయ్య తెలిపారు. ట్రస్ట్ సొసైటీ కమిటీల వారు కోర్టు కేసులకు , అడ్వకేట్ ఫీజులకు ,పోలీసుల లంచాలకని దేవుని డబ్బులు వృాఎధా చేయ వద్దని హితవు పలికారు. హెబ్రోన్ చర్చి అభివృాఎద్ధి, సువార్త పరిచర్య, సేవకుల సంక్షేమం, చర్చిల విస్తరణకు కృాఎషి చేయాలని ఆయన కోరారు.

## ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు
## ముఖ్య అతిథిగా చిలకలూడా సీఐ అనుదీప్



సీతాఫలమండి, మేజర్ న్యూస్: 76వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా నామాలగుండు చౌరస్తాలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన చిలకలగూడా సీఐ అనుదీప్. ఈ కార్యక్రమంలో స్థానికులు అమరావతి ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ రెడ్డి, హైకోర్టు న్యాయవాది భాస్కర్ గిరి, బాబు రావ్, రాజు, ఫోటో గ్రాఫర్ రాజు అన్న తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ నాయకుడు బొల్ల సుమిత్ ఆధ్వర్యంలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు



సీతాఫలమండి, మేజర్ న్యూస్: సీతాఫలమండి డివిజన్ వారాసిగూడా బీఆర్ఎస్ నాయకుడు బొల్ల సుమిత్ ఆధ్వర్యంలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఏసీపీ జైపాల రెడ్డి, స్థానికులు పాల్గొన్నారు.

# చిన్నారుల్లో విశేష ప్రతిభ దాగిఉంది.... ఏకాగ్ర చెస్ అకాడమీ



సోమాజిగూడ /మేజర్ న్యూస్ : ఏకాగ్ర చెస్ అకాడమీ చిన్నారుల్లో విశేష ప్రతిభ దాగిఉందని, రానున్న రోజుల్లో ఈ అకాడమీ నుండి మేటి ఛాంపియన్స్ వస్తారన్న నమ్మకం ఉందని మాజీ వరల్డ్ చెస్ ఛాంపియన్ విశ్వనాథన్ ఆనంద్ కు చెస్ ట్రైనర్ గా వ్యవహరించిన ప్రముఖ చెస్ ట్రైనీ వెంకటాచలం శరవణన్ అన్నారు. శనివారం జూబ్లీహిల్స్ లోని ఏకాగ్ర చెస్అకాడమీలో గత 10రోజులుగా నిర్వహిస్తున్న చెస్ శిక్షణా శిబిరం ముగింపు వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శరవణన్ మాట్లాడుతూ ఏకాగ్ర చెస్ అకాడమీ చిన్నారులైన సూపర్ ట్విన్స్ అమయ అగర్వాల్, అనయ్ ఆగర్వాల్ లు యూరప్ లో జరిగిన చెస్ టోర్నమెంట్ ఛాంపియన్ గా నిలవడం గొప్పవిషయమని అభినందిస్తూ వారిని ఘనంగా సత్కరించారు. నేడు చెస్ కు ఆదరణ పెరిగిందని, అవకాశాలు, పరిస్థితులు, టెక్నాలజీ ఉందని, కానీ ఏమీ లేని రోజుల్లో చెస్ లో ఛాంపియన్ గా నిలిచిన విశ్వనాథన్ ఆనంద్ అందరికీ ఆదర్శమన్నారు. ఏకాగ్ర చెస్ అకాడమీ చిన్నారులు గ్రాండ్ మాస్టర్స్ అయ్యే లక్షణాలు వుష్కలంగా ఉన్నాయని. చెస్ ఆటగా కాకుండా మేథోశక్తిలా ఉపయోగపడుతుందన్నారు. కార్యక్రమంలో అకాడమీ సీఈఓ సందీప్ నాయుడు, చీఫ్ కోచ్ చైతన్య, కోచ్ లు శీతల్, భరత్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు.

## ఎరాయా లైఫ్స్పెసెస్ లిమిటెడ్ అనుబంధ సంస్థ ఎబిక్స్క్యాష్ ట్రావెల్ విభాగం అద్భుతమైన పనితీరు

సోమాజిగూడ/మేజర్ న్యూస్ : ఎరాయా లైఫ్స్పెసెస్ లిమిటెడ్ తన అనుబంధ సంస్థ ఎబిక్స్క్యాష్ ట్రావెల్ విభాగం సాధించిన కీలక విజయాలను ప్రకటించింది. డిసెంబర్ 2024తో ముగిసిన త్రైమాసికంలో, ఈ విభాగం 10,030 మిలియన్ల తో 1,110 మిలియన్ల నికర ఆదాయం, మరియు 75 మిలియన్ల ను సాధించింది. కార్పొరేట్ ప్రయాణాలు, ఎం.ఐ.సి. ఈ, లగ్జరీ రైళ్లు వంటి రంగాల్లో 585.3 మిలియన్ల ఆదాయం రాబట్టింది. డెక్కన్ ఒడిస్సీ వంటి లగ్జరీ రైళ్లు మరియు స్విస్ ట్రావెల్ సేవలు సానుకూలంగా దోహదపడ్డాయి. వయా.కమ్ ఆన్లైన్ ట్రావెల్ ఏజెన్సీ ఇండోనేషియా, ఫిలిప్పీన్స్లో బలమైన లాభాలను చూపించగా, ఇతర ప్రాంతాల్లో అభివృాఎద్ధి కొనసాగుతోంది. 2025లో బలమైన వృాఎద్ధి సాధించడంపై నమ్మకంతో ఉన్నాం, అని ఎబిక్స్ మేనేజింగ్ డైరెక్టర్ నవీన్ కుందు అన్నారు. కంపెనీ వినూత్న పరిష్కారాలతో ముున్ముందు మరింత విస్తరణపై దృాఎష్టి పెట్టింది.

# బిజెపి దాడి నుండి రాజ్యాంగాన్ని రక్షించుకోవాలి

★ బిజెపి వారిది విభజన మరియు రాజ్యాంగ వ్యతిరేక సిద్ధాంతం – ఆమ్ ఆద్మీ పార్టీ తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ దిడ్డి సుధాకర్ పిలుపు



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : సార్వభౌమాధికారం, స్వేచ్ఛ, ఐక్యత, సమగ్రత, సమానత్వ హక్కులు కల్పిస్తున్న భారత రాజ్యాంగాన్ని బీజేపీ దాడులనుండి రక్షించడం ప్రజలందరి కర్తవ్యం అని ఆమ్ ఆద్మీ పార్టీ తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ దిడ్డి సుధాకర్ అన్నారు. 76 వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా లిబర్టీ, ఆమ్ ఆద్మీ పార్టీ రాష్ట్ర కార్యాలయంలో ఆదివారం జాతీయ పతాకాన్ని డాక్టర్ దిడ్డి సుధాకర్ ఎగురవేశారు. ఈ సందర్భంగా భారత రాజ్యాంగాన్ని రక్షిస్తామని అయన ఆప్ కార్యకర్తలతో ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం మాట్లాడుతూ.. ఆర్ఎస్ఎస్, బిజెపి, సంఘ్ పరివార్ శక్తులు భారత రాజ్యాంగ వ్యతిరేక సిద్ధాంతం, ఫాసిస్ట్ మనువాద భావజాలాన్ని దేశ ప్రజలపై రుద్దడానికి కుట్రలు పన్నీతున్నారని చెప్పారు. దీనిని తిప్పికొట్టవలసిన అవసరముందని డాక్టర్ దిడ్డి సుధాకర్ పిలువునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆప్ నేతలు సోలమన్ రాజ్, మహమ్మద్ మజీద్, బూర రాములు గౌడ్, యమునా గౌడ్, లక్ష్య నాయుడు, సుధారాణి, ఆఫ్జాల్ సలీమ్, రహమాన్ షరీఫ్, అఫ్సర్ సలాం, దర్శనం రమేష్, జైసింగ్, కొడంగల్ శ్రీనివాస్, శివాజీ, రాకేష్ రెడ్డి, తివారి, వివేకానంద తదితరులు పాల్గొన్నారు.

## తెదేపా ఆధ్వర్యంలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

సీతాఫలమండి, మేజర్ న్యూస్: భారత 76వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా



ఈ రోజు చిలకలగూడాలోని గాంధీజీ విగ్రహం వద్దనున్న తెలుగుదేశం పార్టీ జెండా గద్దె వద్ద తెదేపా సీతాఫలమండి డివిజన్ అధ్యక్షుడు జి.వి. కృష్ణ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెదేపా సికింద్రాబాద్ ఇంచార్జ్ వల్లారపు శ్రీనివాస్ విచ్చేసి జాతీయ జెండాని ఆవిష్కరించారు. అనంతరం వల్లారపు శ్రీనివాస్ మాట్లాడుతూ రెండు తెలుగు రాష్ట్రాలలోని యువత ముందుకు రావాలని, అభివృద్ధి చెందుతున్న భారతదేశం యొక్క ఖ్యాతిని మరింత ఇనుమడింప చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెదేపా సీనియర్ నాయకులు పరిటాల విజయకుమార్, పిట్ల శంకర్ ముదిరాజ్, ప్రకాష్, చిరంజీవి రాజు, శేషిరేఖ, రాహుల్, నాయుడు, టౌలర్ శ్రీను, అనిల్, అలెగ్జాండర్, బండి మురళి క్రిష్ణ, చంద్రమోహన్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్లో గణతంత్ర దినోత్సవ వేడుకలు

## కార్యాలయంలో జెండా ఆవిష్కరణ చేసిన ఉప్పల శ్రీనివాస్ గుప్తా

హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : గణతంత్ర దినోత్సవాన్ని వురస్కరించుకొని ప్రజాస్వామ్య స్ఫూర్తి ప్రతి ఒక్కరిలో పెంపొందాలని టిపిసిసి ప్రచార కమిటీ రాష్ట్ర కో కన్వీనర్, అంతర్జాతీయ ఆర్య వైశ్య ఫెడరేషన్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ మరియు రాష్ట్ర అధ్యక్షుడు ఉప్పల శ్రీనివాస్ గుప్త గారు అన్నారు. ఆదివారం జరిగిన గణతంత్ర దినోత్సవ వేడుకల్లో కుభేర టవర్స్ లో గంజి రాజమౌళి గుప్తతో కలిసి జాతీయ జెండా ను ఆవిష్కరించారు. ఈ సందర్భగా ఆయన మాట్లాడుతూ.. ప్రజలందరికీ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. భారతదేశం సర్వసత్తాక, సామ్యవాద, లౌకిక, ప్రజాస్వామ్య, గణతంత్ర రాజ్యంగా ఏర్పాటైన రోజు అని ఆయన అన్నారు. ప్రతీఒక్కరు రాజ్యాంగ స్ఫూర్తికి అనుగుణంగా నడుచుకోవాలని ఆయన అన్నారు. అనంతరం ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ ఫౌండర్ , మాజీ రాజ్యసభ ఎంపీ రాందాస్ అగర్వాల్ వర్ధంతి సందర్భంగా నిరుపేదలకు చీరలు దుస్తువులు పంపిణీ చేశారు. దేశ వ్యాప్తంగా వున్న ఆర్య వైశ్యులను ఏకం చేయడం ఐ వి ఎఫ్ ప్రధాన లక్ష్యం అని ఆయన అన్నారు. ఆర్య వైశ్యులు అన్ని రంగాల్లో రాణించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో వైశ్య ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి పబ్బ చంద్రశేఖర్ గుప్త , సహాయ కార్యదర్శి కటకం శ్రీనివాస్ గుప్త , యూత్ అధ్యక్షుడు



కట్ట రవి, కాచాం కృాఎష్ణమూర్తి , రాష్ట్ర అడ్వైజర్ ముత్యాల సత్తయ్య , మహిళ విభాగ్ అధ్యక్షురాలు చంద భాగ్య లక్ష్మి , ప్రధాన కార్యదర్శి మంజుల , సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం చరిత్ర సృష్టించింది

## రవీందర్ రావు



మర్రిగూడ, మేజర్‌న్యూస్ : తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం పేద ప్రజలను దృష్టిలో ఉంచుకుని ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేస్తూ చరిత్ర సృష్టించిందనీ నాంపల్లి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు వెన్నమనేని రవీందర్ రావు అన్నారు. ఆదివారం ఆయన కొట్టల గ్రామంలో అమలు చేస్తున్న నాలుగు సంక్షేమ పథకాల కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. గత పది సంవత్సరాల కాలంలో పేద ప్రజలకు ఇందిరమ్మ ఇళ్లను ఏ ప్రభుత్వం నిర్మించి ఇవ్వలేదని ఆయన అన్నారు. ఇందిరమ్మ రాజ్యంలో ప్రజలు సుభిక్షంగా వుండాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సాహసోపేతమైన నిర్ణయాలను తీసుకుంటున్నారని ఆయన అన్నారు. మునుగోడు ముద్దుబిడ్డ ఎంఎల్ఏ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సారథ్యంలో నియోజకవర్గం అన్ని రంగాలలో అభివృద్ధి పథంలో దూసుకుపోతోందని అన్నారు. నూతన బస్ స్టేషన్ నిర్మాణ ప్రతిపాదనలు, రవాణా సౌకర్యాన్ని పునరుద్ధరించడం, రోడ్ల నిర్మాణం, ప్రజలకు అవసమయ్యే త్రాగునీరు వంటి కార్యక్రమాలతో ఎంఎల్ఏ రాజగోపాల్ రెడ్డి అధికారులతో వరుస సమీక్షలు నిర్వహిస్తున్నారని అన్నారు. నిత్యం ప్రజలతో మమేకమై నియోజవర్గాన్ని అభివృద్ధి పథంలో ముందుకు వెళుతుందని అన్నారు. మునుగోడు అంటేనే గోస అనే నానుడిని రాజన్న దాన్ని తిరగరాసరని అన్నారు. మంత్రి పదవి ఇస్తే మరింత అభివృద్ధిని చూడోచ్చని ఈ సందర్భంగా ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు రాందాస్ శ్రీనివాస్, మాజీ జడ్పీటీసీ మేతరి యాదయ్య, మండల మహిళా యువ నాయకురాలు మెండు దీపికా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు లక్ష్యాలను నిర్దేశించుకోవాలి

## వల్లంల సంతోష్ యాదవ్



మర్రిగూడ, మేజర్‌న్యూస్ : విద్యార్థులు క్రమ శిక్షణతో వుంటూ లక్ష్యాలను నిర్దేశించుకోవాలని సామాజిక కార్యకర్త వల్లంల సంతోష్ యాదవ్ అన్నారు. ఆదివారం మండలంలోని యరగండ్లపల్లి జడ్పీ హైస్కూల్‌లో చదువుకుంటున్న 60 మంది విద్యార్థులకు 60 వేల విలువచేసే స్పోర్ట్స్ డ్రెస్ (టీ షర్ట్స్, ప్యాంట్స్), షూస్ అందజేశారు. ఈ సందర్భంగా సంతోష్ యాదవ్ మాట్లాడుతూ పేదరికం చదువుకు భారం కాదని వాటన్నింటిని అధిగమించాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుకునే విద్యార్థులే ఉన్నత శిఖరాల్లో ఉన్నారని గుర్తు చేశారు. కష్టపడి చదువుకొని తల్లిదండ్రులకు, గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని విద్యార్థులను కోరారు. చదువులో రాణించే విద్యార్థులకు తన వంతు సహకారం ఎప్పటికీ ఉంటుందని అన్నారు. భవిష్యత్తులో యరగండ్లపల్లి హైస్కూల్‌ను రెసిడెన్షియల్ పాఠశాలగా మార్చేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయుల బృందం సంతోష్ యాదవ్‌ను శాలువాతో సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం గణతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొని విద్యార్థులకు బహుమతులను అందజేశారు.

# ఆర్టిజన్స్‌ను విద్యుత్ సంస్థలో విలీనం చేయాలి

## పల్లా దేవేందర్ రెడ్డి ఏఐటీయూసీ కార్యదర్శి




నల్గొండ టౌన్, మేజర్‌న్యూస్ : టివిఏసి జేఏసి ఆధ్వర్యంలో నల్లగొండలో చేపట్టిన 5 రోజుల రిలే నిరాహారదీక్షలను శుక్రవారం నిమ్మరసం ఇచ్చి దేవేందర్ రెడ్డి విరమింప చేశారు. దీక్షలు ముగింపు సందర్భంగా ఏఐటియుసి జిల్లా కార్యదర్శి పల్లా దేవేందర్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ఐదు రోజులు వేలాదిమంది విద్యుత్ సంస్థ కార్మికులు రోడ్లమీద ఆందోళన చేసిన ప్రభుత్వం స్పందించకపోవడం బాధాకరమన్నారు. తక్షణమే ఆర్టిజన్లను చర్చలు పిలిచి సమస్యకు పరిష్కారం ఆలోచించాలని వారందరిని విద్యుత్ సంస్థలో విలీనం చేయాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ఆర్టిజన్ విలీనం చేసేందుకు అన్ని అర్హతలు ఉన్నాయని అన్నారు. సబ్ స్టేషన్‌లో సిబ్బంది కొరత తీవ్రంగా ఉందని దానివల్ల పని భారం పెరిగిపోయి తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. విద్యుత్ సంస్థలో విధులు నిర్వహిస్తున్న ఆర్టిజన్స్‌ను తక్షణమే కన్వర్షన్ చేయాలని ఆర్టిజన్స్ జిల్లా కన్వీనర్ పెరిక శేఖర్ డిమాండ్ చేశారు. విద్యుత్ సంస్థలో గత 20 సంవత్సరా లుగా ఎవరికి ఆటంకం కలిగించకుండా విధులు నిర్వహిస్తున్నామని అర్హతను బట్టి కన్వర్షన్ ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం అసెంబ్లీ సాక్షిగా మమ్మల్ని గుర్తించిందని కానీ బ్రిటిష్ కాలం నాటి స్టాండింగ్ ఆర్డర్స్ రూల్స్ ను అమలు చేస్తూ రెగ్యులర్ ఉద్యోగులకు, ఆర్టిజన్స్‌కు వ్యత్యాసం కల్పించేలా ప్రభుత్వం వ్యవహరిస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఆర్టిజన్‌లను విద్యార్హతలను బట్టి జూనియర్ లైన్ మెన్‌లుగా డిప్లొమా వారికి సబ్ ఇంజనీర్లుగా ఆఫీస్ సబార్డినేటర్ లుగా జూనియర్ అసిస్టెంట్‌గా ప్రభుత్వం గుర్తించాలని కోరారు. చాలీచాలని వేతనాలతో జీవనాన్ని గడుపుతున్నామని కాబట్టి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజా పాలన ప్రభుత్వం ప్రభుత్వ పరంగా అన్ని సౌకర్యాలు కల్పించేలా కన్వర్షన్ చేసి ఉద్యోగ భద్రత కల్పించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కో చైర్మెన్ శ్రీపతి రమేష్,జిల్లా జాయింట్ సెక్రటరీలు జిట్టబోయిన లింగస్వామి దాసరి యాదయ్య,కోషాధికారి హతీరాం నాయక్, జిల్లా నాయకులు గుండ్ల లింగారెడ్డి, పోతెపాక విజయ్, కాశీరాములు, చంద్రశేఖర్ రెడ్డి,సురేష్ బాబు, యూనిస్, (ట్రాన్స్కో), గోవర్ధన్ రెడ్డి, జిల్లా మహిళా నాయకురాళ్లు ఉమాదేవి, అరుణ,రమా, నాగమణి, రఫీయాబేగం, లక్ష్మి, పరమేష్, జానకి, నరంప్మా, ప్రవీణ్, లక్ష్మీనారాయణ, పరమేష్, సతీష్, యాదయ్య, శ్రీకాంత్, దేవరకొండ డివిజన్ సెక్రెటరీ రాంచంద్ నాయక్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# రేపు నల్లగొండలో జరిగే రైతు మహా ధర్నాను జయప్రదం చేయాలి

## బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు మున్న మల్లయ్య యాదవ్

నూతనకల్, మేజర్‌న్యూస్ : రేపు నల్లగొండ జిల్లా కేంద్రంలో జరిగే రైతు మహా ధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు మున్న మల్లయ్య యాదవ్ అన్నారు.ఆదివారం మండల కేంద్రంలోని ప్రెస్‌క్లబ్ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ అన్ని గ్రామాల నుండి పెద్ద ఎత్తున రైతులు, బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు తరలి రావాలని అన్నారు.అర్హులైన వారందరికీ రేషన్ కార్డులు,ఇండ్లు,రైతులకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని ఉన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి బత్తుల సాయి గౌడ్, లింగరాజు యాదవ్, మొగుళ్ళ వెంకన్న,బత్తుల విద్యాసాగర్,మూరగుండ్ల సైదులు, పంతం యాకయ్య, సురేందర్, వీరు యాదవ్, విజయ్, అనిల్ పాల్గొన్నారు.



# విద్యార్థులకు పరీక్షా సామాగ్రి అందజేత



నూతనకల్, మేజర్‌న్యూస్ : మండల కేంద్రంలోని నాగార్జున ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు మండల పరిధిలోని దిర్శనపల్లి గ్రామానికి చెందిన, యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు నల్లెడ తిరుమల్ రెడ్డి సహకారంతో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగం సుధాకర్ రెడ్డి ఆధ్వర్యంలో పరీక్ష సామాగ్రిని అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదివి పాఠశాలకు, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావడంతో పాటు, వారి ఉజ్వల భవిష్యత్తుకు కృషి చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ మారగాని వెంకట్ గౌడ్, నాయకులు సజ్జన్ నాయక్, రవీందర్ నాయక్, మండల సేవాదళ్ అధ్యక్షులు మహేష్, అశోక్, ప్రశాంత్ రెడ్డి పాల్గొన్నారు.

# వైద్యరంగంలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారికి ప్రశంస పత్రాలు అందజేత





నూతనకల్, మేజర్‌న్యూస్ : మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో విధులు నిర్వహిస్తున్న మండల వైద్యాధికారి ఆశ్రిత, సూపర్వైజర్ చిన్ని, ల్యాబ్ టెక్నీషియన్ ఉషారాణిలు వైద్యరంగంలో విశేష సేవలు అందించినందుకు గాను గణతంత్ర దినోత్సవం సందర్భంగా జిల్లా కలెక్టర్ కార్యాలయంలో డిఎంహెచ్వో డాక్టర్ కోటచలం చేతుల మీదుగా ఉత్తమ ప్రశంసాపత్రాలను ఆదివారం అందుకున్నారు. ఈ సందర్భంగా ప్రాథమిక ఆరోగ్య సిబ్బంది శుభాకాంక్షలు తెలియజేశారు.

# ప్రభుత్వ పాఠశాలకు టేబుళ్లు, బీరువా అందజేసిన పూర్వ విద్యార్థులు



మునుగోడు, మేజర్‌న్యూస్ : మండలంలోని సింగారం గ్రామం ప్రాథమికోన్నత పాఠశాలలో మౌలిక వసతులను మెరుగుపరిచేందుకు పాఠశాలలో చదువుకున్న ఇద్దరు పూర్వ విద్యార్థులు ముందుకొచ్చారు. గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఆదివారం పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఉప్పునూతల రమేష్ 5 టేబుళ్లను, అదేవిధంగా సోమగాని రమేష్ ఒక బీరువాను అందజేశారు. పాఠశాల విద్యార్థులకు ఆపద్బాంధవ ట్రస్టు ఆధ్వర్యంలో కోడి చంటి, పిట్టల వెంకటే శ్వర్లు ఆటల పోటీలను నిర్వహించి గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. వారిని ప్రదానోపాధ్యాయురాలు ధనలక్ష్మి, ఉపాధ్యాయులు ఎన్. నరేందర్, జె.మంజుల ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి కె.గీత, జిల్లా వెంకటేశ్వర్లు, పోగుల ప్రకాష్, కుంభం చెన్నారెడ్డి, గుర్రాల సురేష్, గుర్రాల యశోద, కోతి సుగుణ, యువకులు పాల్గొన్నారు.

# ప్రజా పాలన పథకాల ప్రారంభోత్సవం



మోతే, మేజర్‌న్యూస్ : మండల పరిధిలోని విబాలాపురం గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన మోతె మండలం విభలాపురం గ్రామంలో రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డు, ఇందిరమ్మ ఇల్లుల, పథకాల అమలులో భాగంగా పైలెట్ గ్రామంగా విభలాపురం గ్రామ పంచాయతీని ఎంపిక చేయడం జరిగింది ఇట్టి సభలో పాల్గొన్న మోతె మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కీసర సంతోష్ రెడ్డి, సింగల్ విండో మాజీ చైర్మన్ మైనంపాటి గురువారెడ్డి.ఇట్టి కార్యక్రమంలో మండల వర్కింగ్ ప్రెసిడెంట్ పులి ఈదయ గౌడ్, ఉర్లకొండ గ్రామ అధ్యక్షులు మామిడి వెంకటేశ్వర్లు,మండల మరియు గ్రామ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్క కుటుంబానికి సంక్షేమ పథకాలు అందజేస్తాం



తుర్కపల్లి, మేజర్‌న్యూస్ : ప్రతి ఒక్క కుటుంబానికి సంక్షేమ పథకాలు అందజేస్తామని ఆలేరు మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ అయినాల చైతన్య మహేందర్ రెడ్డి అన్నారు. ఆదివారం తుర్కపల్లి మండలం కోనాపూర్ గ్రామంలో ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు, రైతు భరోసా లబ్ధిదారులకు మంజూరి ఉత్తర్వుల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం ఉచిత బస్సు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్తు, 500 కే గ్యాస్ సిలిండర్ తో పాటు నాలుగు సంక్షేమ పథకాలను అందజేస్తున్నట్టు తెలిపారు. కోనాపూర్ గ్రామంలో 25 రేషన్ కార్డులు, 29 మందికి ఇందిరమ్మ ఇండ్లు, 571 మందికి రైతు భరోసా, ఇద్దరికీ ఇందిరమ్మ ఆత్మీయ భరోసా లబ్ధిదారులను ఎంపిక చేసి ఉత్తర్వులను అందజేసినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల స్పెషల్ ఆఫీసర్ జగదీష్ కుమార్, ఎంపీడీవో ఝాన్సీ లక్ష్మీబాయి, ఎంపీఓ వెంకటేశ్వర్లు, ఏవో ఉమా శ్రీ, డిప్యూటీ తాసిల్దార్ కల్పన, సూపరిండెంట్ వినోద్ రెడ్డి, ఏపీవో లింగంపల్లి నరసయ్య, ఏఈ రమాపతి, ఏఈవోలు, పంచాయతీ కార్యదర్శులు, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు ధనావత్ శంకర్ నాయక్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ చాడ భాస్కర్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు భాస్కర్ నాయక్, మాజీ ఎంపీటీసీలు కానుగంటి శ్రీనివాస్ యాదవ్, మోహన్ బాబు నాయక్, బిసి సెల్ అధ్యక్షుడు రామగొని వెంకటేష్, యూత్ మండల అధ్యక్షుడు వల్లపు రమేష్, ఏఎంసీ డైరెక్టర్ పట్టు నాయక్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు సొన్నాయిల రఘు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# సూర్యదినపత్రిక క్యాలెండర్ ఆవిష్కరించిన తహశీల్దార్



అడ్డగూడూర్, మేజర్‌న్యూస్ : అడ్డగూడూర్ మండలం తహశీల్దార్ కార్యలయంలో ఘణతంత్ర దినోత్సవం సంధర్భంగా తహశీల్దార్ శేషగిరి రావు సూర్య దిన పత్రిక క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజా సమస్యలను ప్రభుత్వాల దృష్టికి తీసుకవెళ్ళడంలొ పత్రికలు కీలక పాత్ర పోషిస్తాయని అన్నారు.సూర్య పేపర్ ప్రజలకు ఎంతో చేరువ అవుతు అను నిత్యం ప్రజా సమస్యలపై పోరాడుతూ ప్రజలకు ప్రభుత్వనికి వారదిగా పని చేస్తుందని కొనియాడారు.ఈకార్యక్రమంలో అడ్డగూడూర్ మండలం సూర్యాపేపర్ రిపోర్టర్ కడియం సంజీవ ,ప్రజా ప్రతినిధులు,వివిధ పార్టి నాయకులు,ప్రజా సంఘాల నాయకులు తదితరులు పాల్గోన్నారు.

# రాజ్యాంగం వల్లే ప్రజలకు హక్కులు

## ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఏరెడ్ల చంద్రశేఖర్ రెడ్డి, గౌరవ అధ్యక్షులు గార్లపాటి కృష్ణారెడ్డి

నల్గొండ అర్బన్, మేజర్‌న్యూస్ : రాజ్యాంగం వల్లే ప్రజలకు హక్కులు వచ్చాయని, అమరుల త్యాగాలతో సాధించుకున్న స్వేచ్ఛా స్వాతంత్ర్య ఫలాలు ప్రజలందరికీ అందించడమే రాజ్యాంగ నిర్మాతల ఆశయమని నల్గొండ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఏరెడ్ల చంద్రశేఖర్ రెడ్డి, గౌరవ అధ్యక్షులు గార్లపాటి కృష్ణారెడ్డి అన్నారు. 76వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా నల్గొండ ప్రెస్ క్లబ్ కార్యాలయంలో జాతీయ పతాకావిష్కరణ చేశారు. స్వతంత్ర భారతదేశంలో స్వయంపాలన అమలులోకి వచ్చి, భారతదేశాన్ని సార్వభౌమాధికార, సర్వసత్తాక, గణతంత్ర దేశంగా చాటుతూ రాజ్యాంగం అమలులోకి వచ్చి నేటికీ 76 ఏళ్ళు అయిందని వారు గుర్తు చేశారు. అన్ని వర్గాలకు సామాజిక, రాజకీయ, ఆర్థిక, సాంస్కృతిక రంగాల్లో సమ ప్రాధాన్యం, సమాన భాగస్వామ్యం దక్కేలా రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కలలుగన్న సమ సమాజ సాధనకు ప్రభుత్వాలతో పాటు జర్నలిస్టులు కృషి చేయాల్సిన అవసరం ఉందని వారు అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి వంగాల



శ్రీనివాస్ రెడ్డి, కోశాధికారి గుండాల యాదగిరి, ఉపాధ్యక్షులు కట్టా సుధాకర్, మదనాచారి, కార్యదర్శులు నత్తి ఉపేందర్, మహమ్మద్ సయ్యద్, పిట్టల రామకృష్ణ, ఉయ్యాల లింగయ్య, రవీందర్, కార్యవర్గ సభ్యులు పి అశోక్ కుమార్, ఎం.యాదగిరి, వెంకన్న, రాంప్రసాద్, దశరథ, అంజయ్య, వెంకటేశ్వర్లు, దోటి శ్రీనివాస్, సోమ శేఖర్, కే.శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందుతాయి

## - ఉమ్మడి నల్గొండ జిల్లా డిసిసిబి చైర్మన్ కుంభం శ్రీనివాస్ రెడ్డి

## - గుండ్లోరిగూడెంలో లబ్దిదారులకు మంజూరు పత్రాలను అందేసిన చైర్మన్

మునుగోడు, మేజర్‌న్యూస్ : అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందుతాయని ఉమ్మడి నల్గొండ జిల్లా డిసిసిబి చైర్మన్ కుంభం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశానుసారం మండలంలో నాలుగు సంక్షేమ పథకాలను అమలు చేయడానికి ఎంపిక చేసిన గుండ్లోరీ గూడెం గ్రామంలో ఆదివారం ఇందిరమ్మ ఆత్మీయ భరోసా,రైతు భరోసా, నూతన రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్లు సంక్షేమ పథకాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంక్షేమ పథకాలు నిరంతర ప్రక్రియ అని ఎవరు ఆందోళన చెందవద్దని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మాట ప్రకారం ఆరు గ్యారంటీలను అమలు చేస్తోందన్నారు. మిగిలిన 2 లక్షల రూపాయల ఋణ మాఫిని కూడా ప్రభుత్వం త్వరలోనే లబ్ధిదారులకు అందజేస్తుందన్నారు. ఓర్వలేక ప్రతి పక్ష పార్టీలు మోసపూరిత మాటలు చెబుతూ లబ్దిదారులను తప్పుదోవ పట్టిస్తున్నారని విమర్శించారు. ఎవరు కూడా ఇతర పార్టీల మాటలు నమ్మకుండా అర్హులైన ప్రతి ఒక్కరూ సంక్షేమ పథకాలకు నిరంతరం దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. అనంతరం లబ్దిదారులకు మంజూరు పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి వెంకయ్య, తహసిల్దార్ ఏమ్.నరేందర్,మండల అభివృద్ధి అధికారి టీ.శాంత కుమారి, డిప్యూటీ తహసీల్దార్ నేలపట్ల నరేష్,మండల వ్యవసాయ అధికారి ఏస్.పద్మజ,మండల పంచాయతీ అధికారి కే



స్వరూప, ఎపీఎం దాసరి మైసేశ్వర రావు, ఏపిఓ ఇండ్ల నాగరాజు, వెటర్నరీ డాక్టర్ వెంకన్న జిల్లా నాయకులు వేమిరెడ్డి జితేందర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు భీమనపల్లి సైదులు, కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు దోటి నారాయణ, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పాల్వాయి చెన్నారెడ్డి, మాజీ సర్పంచులు జాల వెంకన్న, మిర్యాల వెంకటేశ్వర్లు, గుండ్లోరీ గూడెం ఉప సర్పంచ్ జంగిలి సాంబయ్య, గ్రామపంచాయతీ కార్యదర్శి పుష్ప, యువజన కాంగ్రెస్ నాయకులు జంగిలి నాగరాజు, గ్రామ శాఖ అధ్యక్షుడు బొల్లం మహేష్, బొల్లం వెంకన్న యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# పేరుకే పేదోళ్లు పథకాలు అన్ని బలిసినోలకేనా

## ఇందిరమ్మ రాజ్యంలో మా పేదోలకు అన్యాయం

## అనర్హులకు పథకాలు కేటాయించారని స్పెషల్ ఆఫీసర్ కారును అడ్డుకున్న గ్రామస్తులు

సంస్థాన్‌నారాయణపురం, మేజర్‌న్యూస్ ః ప్రభుత్వాలు మారుతున్నాయి, అధికారులు మారుతున్నారు కానీ నిరుపేదవాళ్ళకు చెందాల్సిన పథకాలు చెందడం లేదాని కోతులాపురం ప్రజలు వాపోతున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ప్రవేశపెట్టిన నాలుగు గ్యారెంటీల పథకాల పంపిణీ కార్యక్రమాలని ఆదివారం సంస్థాన్ నారాయణ పురం మండలంలోని కోతులాపురం గ్రామంలో నిర్వహించారు. అందులో భాగంగా కోతులాపురం గ్రామానికి ఇందిరమ్మ ఇండ్లను 44, రేషన్‌కా ర్డులను 87, ఆత్మీయ భరోసాలను 43 వచ్చిన పథకాలను లబ్దిదారులకు మండల స్పెషల్ ఆఫీసర్ బి.జయశ్రీ, తహసీల్థార్ కృష్ణ, ఎంపిడివో ప్రమోద్ కుమార్ కలిసి అందజేశారు. గజం భూమిలేని పేద కుటుంబాలకు కాకుండా ఆస్తులు అంతస్తులు ఉన్నవారికి ఇందిరమ్మ ఇండ్లు ఎలా ఇస్తారని అధికారులను నిలదీశారు. ఉండడానికి గూడు లేని వారికి ఇందిరమ్మ ఇండ్లు పథకాలన్ని కేటాయించకుండా ఆత్మీయ భరోసా పథకాన్ని ఎలా అందిస్తారని అధికా రులపై ప్రజలు మండిపడ్డారు. ప్రజలు అడిగిన ప్రశ్నలకు అధికారులు ఏం సమాధానం చెప్పకుండా అక్కడి నుండి వెళ్ళిపోతుండగా గ్రామస్తులు నారాయణపురం మండల స్పెషల్ ఆఫీసర్ కారును అడ్డుకున్నారు. పోలీసులు వచ్చి అధికారి కారుకు అడ్డంగా ఉన్న వారిని పక్కకు జరిపి అధికారులను పంపించారు.

